



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ






| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 60 | ది. 4-6-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 60 | Date : 4-6-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# జిల్లాకో ప్రత్యేక థీమ్... టూరిజం ప్రాంతాల వేదికగా యోగా డే

- జూన్ 7 నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు-యోగా నెలగా జూన్
- పవన్ కళ్యాణ్ పై తెలంగాణ నేతల వ్యాఖ్యలు సరి కావు
- తమిళనాడుతో నాతో సహా వివిధ రాష్ట్రాల నేతలు ప్రచారం చేయలేదా..?
- ఏ ప్రాంతానికి ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు
- డీఎస్సీ నిర్వహణ అనేది టీడీపీ బ్రాండ్
- మంచి పనులపై బురద జల్లడమే కొందరు పనిగా పెట్టుకున్నారు
- మీడియా కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,జూన్ 3 (వార్తాప్రభ) :** ప్రతిష్టాత్మకంగా 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. కోటి మందితో ఈ నెల 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా యోగా డే నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర-2026 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. యోగాంధ్ర-2026 కార్యక్రమం నిర్వహణపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోయే కార్యక్రమాలను ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో వివరించారు. అలాగే ఇటీవల జరుగుతున్న పరిణామాల పైనా మీడియా అడిగిన ప్రశ్నలకు స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానం యోగా. జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళనలు, అనారోగ్య సమస్యలకు యోగా బెస్ట్ మెడిసిన్. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక వికాసాన్ని అందించే సమగ్ర ఆరోగ్య సాధన యోగా. యోగాను మన జీవన విధానంలో భాగం చేసేందుకు యోగాంధ్ర ద్వారా ప్రయత్నిస్తున్నాం. ఈ ఏడాది కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'యోగాంధ్ర-2026' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యం. ఈ ఏడాది 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ థీమ్ "శీస్త్రుఃు టశీతీ ఎముశ్రీస్త్రఎ చాస్త్రఱఅస్త్ర'. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించేందుకు యోగాను అనుసరించాలని చెప్పడమే థీమ్ ఉద్దేశం. ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదు. ప్రతి ఇంట్లో, ప్రతి వ్యక్తి నిత్య సాధనగా అలవాటు చేసుకోవాలి. ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి యోగా ఒక శక్తివంతమైన ఉద్యమంగా మారాలి. ఈసారి యోగాంధ్ర 2026ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. గతేడాది స్ఫూర్తిని కొనసాగించాలి. జూన్ 7 నుంచి 20 వరకు 14 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తాం. అమరావతిలో జరిగే ప్రధాన కార్యక్రమంలో కృష్ణానది వెస్ట్ బైపాస్ వంతెనపై 25 వేల మందితో యోగా ప్రదర్శన నిర్వహిస్తాం. ప్రతి జిల్లాకు ప్రత్యేక థీమ్ నిర్ణయించాం. ఎన్టీఆర్ జిల్లాలో పోలీసు సిబ్బంది, కోనసీమలో రైతులు వంటి ప్రత్యేక వర్గాలతో కార్యక్రమాలు నిర్వహిస్తాం. ప్రతి జిల్లా కేంద్రంలో 2 వేల నుంచి 3 వేల మంది పాల్గొనే కార్యక్రమాలు నిర్వహిస్తాం. రాష్ట్రంలోని 56 ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించి యోగా-టూరిజాన్ని ప్రోత్సహిస్తాం. ఉండవల్లి గుహలు, శ్రీశైలం వంటి చారిత్రక ప్రాంతాలు వేదికలుగా ఈ యోగా కార్యక్రమం చేపడుతున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**విద్యాభ్యాసంతో పాటు యోగాభ్యాసానికి ప్రాధాన్యత..** "యువతలో, మహిళల్లో, విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తి పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాం. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా యోగాను ప్రజారోగ్య ఉద్యమంగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో 10 లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేస్తాం. ప్రస్తుతం ఉన్న ట్రైనర్ల సంఖ్యను 2.50 లక్షలకు పెంచేందుకు కార్యాచరణ చేపట్టాం. యోగాంధ్ర-2026 విజయవంతం కోసం రూ.10 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాం. జిల్లా స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రచారం, నిర్వహణ ఏర్పాట్లకు ఈ నిధులు వినియోగిస్తాం. అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశాం. యోగాను ఒక్కరోజు కార్యక్రమంగా పరిమితం చేయకుండా 365 రోజుల ఉద్యమంగా కొనసాగిస్తాం. రాష్ట్రంలో ఒక కోటి మంది క్రమం తప్పకుండా యోగా చేసేలా చర్యలు తీసుకుంటాం. ఏపీ యోగా ప్రచార పరిషత్, సంజీవని యాప్, హ్యాబిల్డ్ వాట్సాప్ కమ్యూనిటీల ద్వారా నిరంతర శిక్షణ చేపడుతున్నాం. జూన్ నెల మొత్తాన్ని 'యోగా నెల'గా ప్రకటించాం. దీనిని సక్సెస్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సాయం తీసుకుంటున్నాం. ప్రతి ఇంటికి యోగా చేరేలా మంతెన సత్యనారాయణ రాజు ప్రత్యేక వీడియోలు రూపొందించారు. సాధారణ యోగా ఆసనాలు, వ్యాధి నివారణ, రోజువారీ సాధన, యోగా సందేహాలకు సమాధానాలు వంటి అంశాలపై 168కు పైగా వీడియోలు అందుబాటులో ఉన్నాయి. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, టీవీ ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్లు ఉచితంగా ప్రజలకు చేరువ చేయాలి. వాట్సాప్ నంబర్ 81424 04888కు 'ఎఱ' అని మెసేజ్ పంపిస్తే యోగా వీడియోలు వస్తాయి. స్కూళ్లు, కాలేజీల్లో యోగాను చదువులో భాగం చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. చిన్న వయస్సు నుంచే యోగా అలవాటు చేయగలిగితే ఆరోగ్యవంతమైన తరాన్ని తీర్చిదిద్దగలం. యోగాంధ్ర-2026 కోసం యోగాంధ్ర పోర్టల్‌ను ప్రారంభించాం. ఎశీస్త్రుఃఅస్త్రతీఖ.ఖజూ.స్త్రశీజ.అఅ ద్వారా కార్యక్రమాల వివరాలు, వీడియోలు, నమోదు ప్రక్రియ తదితర సమాచారం అందుబాటులో ఉంటుంది. మహిళలు, విద్యార్థుల్లో యోగాపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని సంజీవని ప్రాజెక్టుకు కూడా లింక్ చేసేలా చర్యలు చేపడుతున్నాం. ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఇషా ఫౌండేషన్ సద్గురు జగ్గీ వాసుదేవ్, బ్రహ్మకుమారీస్, దాజీ, బాబా రామ్ దేవ్ లాంటి విశిష్ట వ్యక్తుల భాగస్వామ్యం తీసుకుంటున్నాం.

## తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే భావన ఉంటుంది

### కానీ ఆంధ్రా ప్రజల్లో 'ఆంధ్రా' అనే భావన లోపించింది : డిప్యూటీ సీఎం పవన్

- తెలంగాణ ప్రజలను చూస్తే ముచ్చటగా ఉంటుందన్న పవన్ కళ్యాణ్
- తెలంగాణ అనే బలమైన భావన వారిలో ఉందని ప్రశంస
- ఆంధ్రాలో మాత్రం ఐక్యత లేదని, ఉప ప్రాంతీయతలే ఉన్నాయని ఆవేదన
- ఆంధ్రా ప్రజల్లో కనీసం 'ఆంధ్ర' అనే ఉమ్మడి గుర్తింపు ఉండాలన్న పవన్




**విజయవాడ, జూన్ 3 (వార్తాప్రభ) :** తెలంగాణ ప్రజల్లో 'తెలంగాణ' అనే బలమైన ఐక్యతా భావన ఉందని, దాన్ని చూస్తే తనకు ముచ్చట వేస్తుందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. అయితే, ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి ఉమ్మడి భావన కొరవడిందని, ఇక్కడ ఐక్యతకు బదులుగా ఉప ప్రాంతీయతలు, కులాల ప్రాబల్యం ఎక్కువగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన పవన్, రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య ఉన్న ప్రాంతీయ అస్తిత్వంపై ఆసక్తికర విశ్లేషణ చేశారు. "తెలంగాణ ప్రజలను చూస్తే ఎందుకు ముచ్చటేస్తుందంటే, వారిలో తెలంగాణ అనే భావన ఉంటుంది. తమిళులకు వారి భాషా, ప్రాంతంపై అభిమానం ఉంటుంది. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో 'ఆంధ్రా' అనే ఉమ్మడి భావన కొరవడింది. ఇక్కడ సబ్-రీజనలిజం, కులతత్వమే ఎక్కువ" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను 'జై ఆంధ్ర' అని నినాదం ఇచ్చింది కూడా అందుకేనని పవన్ స్పష్టం చేశారు. కనీసం 'మేమంతా ఆంధ్ర' అనే ఒక ఉమ్మడి గుర్తింపు రాష్ట్ర శ్రేయస్సు కోసం అవసరమని తాను భావిస్తున్నట్లు తెలిపారు. తన సూచనను ఉన్మాద స్థాయికి తీసుకెళ్లమని కాకుండా, రాష్ట్రం కోసం కనీస ఐక్యతను పెంపొందించుకోవాలనే ఉద్దేశంతోనే ఆ మాట చెప్పానని వివరించారు. ఈ రకమైన ఉప ప్రాంతీయతలతో రాష్ట్రం ఇప్పటికే అన్ని రకాలుగా విడిపోయిందని, ఇకనైనా కలపడానికే ప్రయత్నించాలని ఆయన అన్నారు.

**తెలగాణ రాజకీయాలపై ఏపీలో పవన్ కీలక వాఖలు..** తెలగాణ ఎవరి జాగీరు కాదని, అకడి రాజకీయాలో జనసేన భాగసామపై వసున విమరలకు అర లేదని ఆధపదేశ్ ఉప ముఖమతి, జనసేన అధినేత పవన్ కలాణ్ సష చేశారు. బుధవార అమరావతి పరటనలో భాగగా ఆయన మీడియాతో మాటాడారు. తెలగాణలో పోటీ చేసే హకు అకడి భూమిపుతులకే ఉటుదని అనడ సరికాదని, ఇతరులు పోటీ చేయకూడదని అభతరాలు చెపడ తగదని అనారు. అతకుముదు, అమరావతిలోని 58 అడుగుల అమరజీవి పొటి శీరాములు కాస విగహాని సదరిచి పవన్ నివాళు లరిచారు. ఈ సదరగా ఆయన మాటాడుతూ, మహనీయులను కులాలకు పరిమిత చేసే ధోరణిని విమరిచారు.

# ఉచిత న్యాయ సహాయం, కోర్టు ఖర్చుల బాధ్యత వైసీపీదే

## -డీఎస్సీ అభ్యర్థులకు వైఎస్ జగన్ భరోసా

- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు డిమాండ్ చేశామన్న జగన్
- వైసీపీ అధికారంలోకి రాగానే అక్రమాలపై రీ-ఎంక్వైరీ చేయిస్తామని వెల్లడి
- క్రీడా కోటా ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో పారదర్శకత లోపించిందని విమర్శ



**తాడేపల్లి,జూన్ 3 (వార్తాప్రభ) :** డీఎస్సీ పరీక్షల్లో తీవ్ర అన్యాయం జరిగిందంటూ ఆందోళన చెందుతున్న అభ్యర్థులకు తమ మద్దతు ఉంటుందని వైసీపీ అధినేత జగన్ ప్రకటించారు. బాధితుల పక్షాన నిలిచి వారికి అవసరమైన ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తామని, కోర్టు ఖర్చులన్నింటినీ తమ పార్టీయే భరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. డీఎస్సీ అక్రమాలపై ఇప్పటికే సీబీఐ విచారణకు డిమాండ్ చేశామని గుర్తుచేసిన ఆయన.. భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ అక్రమాలపై రీ-ఎంక్వైరీ చేయించడంతో పాటు, కేసుల దర్యాప్తు కోసం ప్రత్యేక కమిషన్ కూడా వేయిస్తామని స్పష్టం చేశారు. క్రీడా కోటా ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో పారదర్శకత పూర్తిగా లోపించిందని జగన్ తీవ్రంగా విమర్శించారు. ఎలాంటి పరీక్షలు లేకుండా కేవలం సర్టిఫికెట్ల ఆధారంగానే ఉద్యోగాలు ఇస్తామంటూ ప్రభుత్వం జీవో ఇచ్చిందని, చంద్రబాబు తనకు కావలసిన వారికి లబ్ధి చేకూర్చడానికే ఈ గేట్లు తెరిచారని ఆరోపించారు. అనుకున్న వారికి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి కాగానే, మళ్లీ పాత జీవోను మార్చేసి కొత్త జీవోను తీసుకురావడంలో ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పాలకుల స్వార్థం స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. ప్రస్తుత డీఎస్సీ నిర్వహణలో లీకేజీల దగ్గర నుంచి అనేక అవకతవకలు బయటపడుతున్నాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించిన అభ్యర్థులకు కూడా ఉద్యోగాలు రాలేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రాలేదనే నెపంతో ఫస్ట్ ర్యాంకర్లను పక్కన పెట్టారని ప్రభుత్వం చెబుతుంటే.. మరి అదే అభ్యర్థులు న్యాయం కోసం కోర్టులను ఎందుకు ఆశ్రయిస్తున్నారని ప్రశ్నించారు. అభ్యర్థుల ఫిర్యాదులకు ప్రభుత్వం నుంచి సరైన సమాధానాలు కరవయ్యాయని, అధికారుల తీరులో తీవ్ర లెక్కలేనితనం కనిపిస్తోందని జగన్ దుయ్యబట్టారు.




## జియో రిఫరెన్స్ పనులు వేగవంతంగా పూర్తి చేసి, నివేదిక సమర్పించండి - జిల్లా కలెక్టర్




**ఏలూరు,జూన్ 3 (వార్తాప్రభ) :** జిల్లాలో అటవీ వంటి ప్రాంతాల గుర్తింపు, డిజిటైజ్, జియో-రిఫరెన్స్ పనులు వేగవంతం చేసి నివేదికలు సమర్పించాలని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం అటవీ భూములు మరియు అటవీ-వంటి ప్రాంతాలను గుర్తించి, డిజిటైజ్ చేసి, జియో-రిఫరెన్స్ పనుల ప్రగతిపై జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా అటవీశాఖాధికారి సందీప్ రెడ్డి తో కలిసి కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రభుత్వ రికార్డులలో అడవులుగా నమోదు చేయబడిన భూములు, గెజిట్ నోటిఫికేషన్లు, బ్లాక్ మ్యాప్‌లు మరియు కె.ఎం.ఎల్.లేయర్‌లను ఉపయోగించి అటవీ బ్లాక్‌ల డిజిటైజేషన్ మరియు జియో-రిఫరెన్సింగ్‌తో పాటు, క్షేత్రస్థాయి ధృవీకరణ చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలో జిల్లాలో నోటిఫైడ్ అడవులు అన్-నోటిఫైడ్ అడవులు, ఆక్రమణలు, ప్రాంతాలు, క్షీణించిన మరియు చెట్లు లేని భూములు, మరియు ప్రభుత్వ అలాగే ప్రైవేట్ తోటల పెంపకంపై డేటా సేకరణ చేయాలన్నారు. అటవీ భూములను గుర్తించి డిజిటైజ్ చేసే సమయంలో ఆర్.ఎస్.ఆర్., అడంగల్ , మ్యుటేషన్, క్షేత్రస్థాయి లో ప్రస్తుత పరిస్థితి లను పరిశీలించి, జియో-రిఫరెన్స్ పనులు వెంటనే పూర్తిచేయాలన్నారు. సమావేశంలో ఇంచార్జ్ జిల్లా రెవిన్యూ అధికారి దేవకీదేవి, జిల్లా పరిషత్ సీఈఓ జగదాంబ, ఆర్డీఓ లక్ష్మీప్రసన్న, వ్యవసాయ శాఖాధికారి హబీబ్ భాషా, సర్వే అధికారి అన్సారీ, అటవీ శాఖాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# హాస్టళ్లను, గురుకులాలను సిద్ధం చేయండి

## -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం



**అమరావతి,జూన్ 3 (వార్తాప్రభ) :** వచ్చే నెల 12 నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీ హాస్టళ్లను, గురుకులాల భవనాలను సిద్ధం చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంచేలా అడ్మిషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. బీసీ బిడ్డలెవరూ బడి బయట ఉండకూడదని స్పష్టంచేశారు. హాస్టళ్లు, తరగతి, విశ్రాంతి గదులను పరిశుభ్రం చేయాలని, పరిశుద్ధమైన నీరందించేలా చూడాలన్నారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత బుధవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లలో అడ్మిషన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్వో ప్లాంట్లు, కిటికీలు, ద్వారాలకు దోమ తెరల ఏర్పాటు గురించి ఆరా తీశారు. బీసీ బిడ్డలు విద్యకు దూరంగా కాకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో విద్యతో పాటు ఆరోగ్య, ఆహార భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. సన్నబియ్యంతో భోజనం, తల్లికి వందనం, విద్యా మిత్ర కిట్లు అందజేయడంతో పాటు సకాలంలో డైట్, కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపు, పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీటి కల్పనకు ప్రాధాన్యమివ్వడం వల్ల గతంలో ఎన్నడూ లేనంతగా టెన్త్, ఇంటర్ లో బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. ఈ ఏడాది ప్రారంభం నుంచే బోధనపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని దిశా నిర్దేశం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. బీసీ హాస్టళ్లలోనూ అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బీసీ బిడ్డలెవరూ బడి బయట ఉండకూడదన్నారు. ఈ నెల అయిదో తేదీన గురుకుల పాఠశాల ప్రిన్సిపాళు ,, హాస్టళ్ల వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, డీబీసీడబ్ల్యూవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఆ కాన్ఫరెన్స్ లో హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని మంత్రి సవిత సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ గురుకులాల కార్యదర్శి మాధవీలత ఇతర అధికారులు పాల్గొన్నారు.

## శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న 'లెస్సపలికితివి' చిత్రం



**విజయవాడ, జూన్ 3 (వార్తాప్రభ) :** శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మిస్తున్న 'లెస్సపలికితివి' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు మైను మాట్లాడుతూ విజయవాడ పరిసర ప్రాంతాలు చిత్రానికి అనుగుణంగా ఉండడం వలన ఇక్కడ షూటింగ్ చేస్తున్నామని అన్నారు.ఈ చిత్రంలో అన్ని ఎమోషన్స్ ఉంటాయని, స్వచ్ఛమైన పల్లెటూరి ప్రేమకథతో పాటు ఫ్యామిలీ ఎమోషన్స్, సెంటిమెంట్స్ కు పెద్దపీట వేశామన్నారు.కొండల పక్కన ఉండే పల్లెటూరి వాతావరణం కోసం విజయవాడ పరిసర ప్రాంతాలలో చిత్రకారిస్తున్నామని దర్శకులు మైను చెప్పారు.చిత్ర నిర్మాత ప్రకాశరావ్ మాట్లాడుతూ మా శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మించిన చిత్రాలలో ని కథలకంటే లెస్సపలికితివి విభిన్నమైనదన్నారు.ఈ చిత్రంలో హీరోగా ప్రభాస్ వర్మ, హీరోయిన్ గా ప్రసన్నా నటించగా శ్రీనివాస్, ఈశ్వరి, రవి, అరుణ చౌదరి, అజయ్ నారగాని,ప్రకాష్, మున్ని,సల్లా విజయ, జానులతారెడ్డి తదితరులు నటించారు. ఈ చిత్రానికి డి. ఓ. పి.ప్రవీణ్, సంగీతం రాణాప్రతాప్, కో డైరెక్టర్ ఎలుబండి శ్రీనివాస్ లు పనిచేస్తున్నారు.

## నివాళులర్పించిన వైసీపీ పెద్దలు



**విస్సన్నపేట,జూన్ 3 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో దళిత సామాజిక వర్గ పెద్ద వైసీపీ సీనియర్ నాయకులు గొర్రెలాజర్ అకాల మరణం చెందడంతో తిరువూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్ది రెడ్డి సూర్యనారాయణ రెడ్డి తదితరులు లాజర్ పార్థివదేహానికి నివాళులర్పి ంచి కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో జడ్పి టిసి సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వర రెడ్డి, ఎంపీపీ గద్దల మల్లయ్య, లీగల్ సెల్ ఎస్టీఆర్ జిల్లా వైసీపీ కార్యదర్శి శిరసాని ప్రకాష్, వైసీపీ మండల అధ్యక్షులు ఓలేటి దుర్గారావు, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎన్ వి కుటుంబ రావు ,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లెపాశీ లక్ష్మయ్య. దామోదర్ రెడ్డి, పిల్లి రాజేష్ ఆలీ రహమాన్ సునీల్ మేకల రవి, బి వెంకటస్వామి ఏ లాలయ్య పవన్, గిరిజన నాయకులు దారావత్ శ్రీనివాసరావు, కెనరా బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొని నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు .

## స్వచ్ఛ పథంతో పల్లెలు పరిశుభ్రం...



**గుడ్లవల్లేరు,జూన్ 3 (వార్తాప్రభ) :** స్వచ్ఛ పథం పథకంతో పల్లెలు పరిశుభ్రమవుతున్నాయని ఎంపీడీఓ ఎండి ఇమ్రాన్ అన్నారు. ఈ పథకం కింద బుధవారం మండలంలోని వడ్లమన్నాడులో పరిసరాలను ఆయన పరిశుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. వడ్లమన్నాడు గ్రామ పంచాయతీ పరిధిలో వడ్లమన్నాడు--చెన్నూరు రహదారిపై స్వచ్ఛ పథం కార్యక్రమం నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగమైన 'స్వచ్ఛ పథం' కార్యక్రమం ప్రతి బుధవారం అన్ని గ్రామాల్లో నిర్వహించబడుతోందని ఎంపీడీఓ ఇమ్రాన్ చెప్పారు. కార్యక్రమంలో భాగంగా రహదారి ఇరువైపులా పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, కలుపు మొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రపరిచారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డెప్యూటీ ఎంపీడీఓలు జి.ఎస్.ఎస్. అంజనాదేవి, వి.ఎలీషారావు, గ్రామ కార్యదర్శి బలగం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత ఎమ్మెల్యే..

● కోడూరు స్వచ్ఛ పథంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**కోడూరు, జూన్ 3 (వార్తాప్రభ) :** మన ఇల్లు ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో, మన ఊరు కూడా అంతే శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి బాధ్యతని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. బుధవారం కోడూరు మండల కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ పథం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వంతెన సెంటర్ నుంచి 11వ నంబర్ కాల్వ వెంబడి జరిగిన పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో ఆయన స్వయంగా చీపురు పట్టి, అధికారులు, స్థానిక పార్టీ నేతలతో కలిసి రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను తొలగించి,మొక్కలు నాటారు. చెత్తను రోడ్డు మీద, కాల్వల్లో వేయవద్దని చెత్తకుండీలను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధా ప్రవీణ్, పంచాయతీ ఈఓ,మల్లి కార్జునరావు, పి ఓ పి ఆర్ డి నాగ రేవతి, స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు

## గన్నవరంలో వైఎస్సార్‌సీపీ బూత్ లెవల్ ఏజెంట్ల సదస్సు





**గన్నవరం,జూన్ 3 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా గన్నవరంలోని ఎస్.ఎం. కన్వెన్షన్ హాల్‌లో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ల కోసం ప్రత్యేక ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పేర్ని నాని, వరికూటి అశోక్ బాబులతో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాల నుండి పెద్ద సంఖ్యలో బూత్ లెవల్ ఏజెంట్లు హాజరయ్యారు

**వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఐక్యతే బలం: పేర్ని నాని..** ఈ సందర్భంగా పేర్ని నాని మాట్లాడుతూ, మోడీ, చంద్రబాబు, లోకేష్‌లు కలిసి వచ్చినా వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఓటును ఎవరూ ఏమీ చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రెండేళ్లు నిండకముందే దివాలా తీసిందని విమర్శించారు. టీడీపీ కార్యకర్తలు ఏ కార్యాలయాలకు వెళ్లినా పనులు కావడం లేదని, ఎమ్మెల్యేలు తమ సొంత కూటమి నాయకుల ఫోన్లు కూడా ఎత్తడం లేదని ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ తీరుపై మండిపడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో డిప్యూటీ సీఎంగా ఉంటూ తెలంగాణలో రాజకీయ సమావేశాలు పెట్టడం విడ్డూరమని, కాపు కులస్తులను మభ్యపెట్టేందుకే ఆయన ఇటువంటి నాటకాలు ఆడుతున్నారని ఆరోపించారు.

**కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి: వల్లభనేని వంశీ..** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తపై బాధ్యత మరింత పెరిగిందని గుర్తు చేశారు. ఓట్ల నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, నియోజకవర్గంలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. కార్యకర్తల కు ఏ అవసరం వచ్చినా తాను అక్కడ ఉంటానని భరోసా ఇచ్చారు.

## ముందుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయవచ్చు

-ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ ఏ.వై.రావు





**విజయవాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే ఆధునిక వైద్య విధానాల ద్వారా అనేక రకాల క్యాన్సర్లను పూర్తిగా నయం చేయవచ్చని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు, సిద్ధార్థ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వై.రావు తెలిపారు. సరైన అవగాహన, ఆరోగ్యకరమైన జీవనశైలి, ముందస్తు పరీక్షల ద్వారా క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. విజయవాడ బెంజ్ సర్కిల్‌లోని వాసవ్య నర్సింగ్ హోంలో డాక్టర్ సమరం అధ్యక్షతన బుధవారం నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో డాక్టర్ ఏ.వై.రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ ప్రపంచవ్యాప్తంగా మానవాళికి ప్రధాన ఆరోగ్య సవాల్‌గా మారిందని చెప్పారు. భారతదేశంలో కూడా క్యాన్సర్ కేసులు ఏటా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత వైద్య పరిశోధనా మండలి, జాతీయ క్యాన్సర్ రిజిస్ట్రీ గణాంకాల ప్రకారం దేశంలో ప్రతి సంవత్సరం సుమారు 15 లక్షలకుపైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. పురుషులలో నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ ఎక్కువగా కనిపిస్తుండగా, మహిళల్లో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార (సర్వికల్) క్యాన్సర్ కేసులు అధికంగా నమోదవుతున్నాయని వివరించారు. క్యాన్సర్ ఒకే కారణంతో వచ్చే వ్యాధి కాదని, అనేక కారణాల ప్రభావంతో ఏర్పడుతుందని చెప్పారు. ధూమపానం, మద్యపానం, వాయు కాలుష్యం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, ఊబకాయం, శారీరక శ్రమ లేకపోవడం, వైరస్ సంక్రమణలు, జన్యుపరమైన అంశాలు క్యాన్సర్‌కు ప్రధాన ప్రమాద కారకాలుగా ఉంటాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పొగాకు వినియోగం వల్ల నోటి, గొంతు, ఊపిరితిత్తుల క్యాన్సర్లు అధికంగా వస్తున్నాయని, క్యాన్సర్ నివారణలో పొగాకు నియంత్రణ అత్యంత కీలకమని డాక్టర్ ఏ.వై.రావు స్పష్టం చేశారు. క్యాన్సర్ ప్రారంభ దశల్లో లక్షణాలు స్పష్టంగా కనిపించకపోవచ్చని, అందువల్ల శరీరంలో వచ్చే చిన్న మార్పులను కూడా నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు. నయం కాని గాయాలు, నోటిలో తెల్లటి లేదా ఎర్రటి మచ్చలు, శరీరంలో గడ్డలు, అసాధారణ రక్తస్రావం, దీర్ఘకాలిక దగ్గు, గొంతు మార్పులు, ఆకస్మికంగా బరువు తగ్గడం, నిరంతర అలసట వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. భారతదేశంలో చాలామంది క్యాన్సర్ రోగులు మూడో లేదా నాలుగో దశలో వైద్యులను సంప్రదించడం వల్ల చికిత్స క్లిష్టమవుతోందని ఆయన అన్నారు. క్యాన్సర్‌పై భయం కంటే అవగాహన అవసరమని చెప్పారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, పండ్లు, కూరగాయలను ఆహారంలో భాగం చేసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన బరువును కొనసాగించడం, పొగాకు--మద్యపానానికి దూరంగా ఉండడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని తెలిపారు. మహిళలు మామోగ్రఫీ, పాప్ స్మియర్ వంటి పరీక్షలు, అవసరమైన వారు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆధునిక వైద్యరంగంలో క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, శస్త్రచికిత్స, రేడియేషన్, కీమోథెరపీతో పాటు నూతన చికిత్సా విధానాలు రోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని డాక్టర్ ఏ.వై.రావు తెలిపారు. సదస్సులో పాల్గొన్న వారు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చి సందేహాలను నివృత్తి చేశారు. డాక్టర్ సమరం మాట్లాడుతూ ప్రజల్లో క్యాన్సర్‌పై అపోహలు తొలగించి, శాస్త్రీయ అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

## నూటికో కోటికో ఒక్కరు

● దివంగత వైసిపి సీనియర్ నాయకులు గొర్రె లాజర్



**విస్సన్నపేట,జూన్ 3 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో సిండికేట్ బ్యాంకు నందు చిన్న ఉద్యోగంతో ప్రారంభమైన దివంగత గొర్రె లాజర్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుడుగా ఉంటూనే అంచలంచెలుగా ఎదిగి బ్యాంకు క్యాషియర్ గా సేవలందిస్తూ ఉద్యోగ విరమణ తీసుకోవడం జరిగింది. తాను రాజకీయాలలో ఉన్న బ్యాంకు ఉద్యోగం చేస్తున్న పేదల అభివృద్ధి కొరకు పాటు బడిన మహోన్నత వ్యక్తిగా పేరు తెచ్చు కున్నారు . బ్యాంకు ఉద్యోగశీ చేస్తూ ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సబ్సిడీ రుణాలను పేదలకు ఇప్పించి ఆర్థిక అసమానతలను రూపుమాపేందుకు నడుం కట్టిన వ్యక్తిగా చరిత్రకు ఎక్కారు. వైసీపీ పార్టీ ఆవిర్భావం నుండి ఆయన వైసీపీ పార్టీలో కొనసాగుతున్నారు. కులమత రాజకీయాలకతీతంగా విలువలకు విశ్వసనీయతకు అద్దం పట్టే వ్యక్తిగా ఆయన ఆలోచనలు ఉండేవని ఆయనను దగ్గరగా చూసినవారు చెప్పుకుంటూ ఉంటారు. తాను సంపాదించిన సొమ్ములో కొంత భాగాన్ని పేదలకు పంచేవారని ఎదుట వారి రూపాయిని ఆశించే వ్యక్తి కాదని సర్వత్రా తెలిసిన విషయమే. తన తరపు వ్యక్తి అన్యాయం చేయాలని చూసినా న్యాయం వైపు నిలిచే ధర్మమూర్తిగా ఆయన అడుగులు వేయడం జరిగేది అని పలుచోట్ల వినిపిస్తుంది. ఆయన భౌతికంగా నేడు లేకపోయినా ఆయన ఆలోచనలు ఆయన ఆశయాలు ఆయన చెప్పిన మాటలు అందరికీ ఒక నిఘంటువు వలె ఉపయోగపడతాయని పలువురు అనుకుంటున్నారు. పలు రాజకీయ పార్టీల నాయకులు దళిత బహుజన ఐక్యవేదిక సభ్యులు ఆయన పార్టీ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పేస్ యాప్ ని, రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలి :వ్యవసాయ కార్మిక సంఘం



**గన్నవరం,జూన్ 3 (వార్తాప్రభ) :** గన్నవరం మండలం మర్లపాలెం లో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులతో భేటీ అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేస్ యాప్ ద్వారా అమలు చేస్తున్న ఉదయం--సాయంత్రం రెండు పూటల పని విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం పేరు మార్చి, పని దినాలు 100 నుంచి 125కు పెంచుతామని చెబుతూనే నిధులు తగ్గిస్తోందని ఆయన ఆరోపించారు. 2020--21లో రూ.1,11,70.86 కోట్లు కేటాయించగా, 2023--24లో రూ.70 వేల కోట్లకు తగ్గించింది అని, 2024--25లో రూ.86 వేల కోట్లకు తగ్గించారని, దీంతో బిల్లులు సకాలంలో చెల్లించక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 2005లో ఆంధ్రప్రదేశ్ లోనే మొదటి గా ఈ పథకం ప్రారంభించారు అని ప్రారంభించిన ఈ 20 ఏళ్లలో లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించిందని, కరోనా సమయంలో నిరుద్యోగులను ఆదుకుందని గుర్తుచేశారు. రాష్ట్ర విభజన అనంతరం 12 ఏళ్లలో రూ.87 వేల కోట్లు రాగా, వేతనాల రూపంలో రూ.52 వేల కోట్లు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు దోహదపడ్డాయని తెలిపారు. వడగాల్పుల్లో నిరంతరం పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నుండి కనీస స్పందన లేదని, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్మికులు, కష్ట జీవులు అని మాట్లాడే ఆయనకు కార్మికుల చావులు కనిపించడం లేదా అని మండిపడ్డారు. మని సందర్భంగా వడదెబ్బకు చనిపోతున్న ప్రతి కార్మికుడికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చట్టవిరుద్ధమైన రెండుపూటల పని విధానానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వస్తి చెప్పాలని, లేదంటే కార్మికులు ఉద్యమించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు మల్లంపల్లి ఆంజనేయులు, స్థానిక నాయకులు, సూరగాని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అసిస్టెంట్ సందీప్ ఆకస్మిక మరణం

● సందీప్ కి నివాళులర్పించిన పలువురు అధికారులు, యూనియన్ నేతలు



**మైలవరం,జూన్ 3 (వార్తాప్రభ) :** స్థానిక డిజిటల్ అసిస్టెంట్ వేములకొండ సందీప్ ఈ నెల 2వ తేదీ మంగళవారం సాయంత్రం గుండెపోటు కారణం గా ఆకస్మికంగా మృతి చెందారు.పది రోజుల క్రితం అల్లూరు 2 స్వర్ణ గ్రామం నందు గ్రేడ్ -5 సెక్రెటరీ గా పదోన్నతి పొందిన సందీప్ మరణం గ్రామ ప్రజలకు తీవ్ర విషాదాన్ని కలిగించింది. సందీప్ మైలవరం గ్రామంలో ప్రభుత్వ సేవల రికార్డింగ్, డేటా ఎంట్రీ, సర్వే కార్యక్రమాల్లో నిబద్ధతతో పనిచేశారు.ఆయన సేవలను గుర్తుచేసుకుంటూ సహచరులు, గ్రామ ప్రజలు తమ ప్రగాఢ సంతాపన్ని తెలియజేశారు. ఈ ఘటనపై మండల స్థాయి అధికారులు ఎంపీడివో,డిప్యూటీ ఎంపీడివో సందీప్ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియజేశారు.

**యూనియన్ నేతలు పరామర్శ :** డిజిటల్ అసిస్టెంట్ యూనియన్ నేతలు సందీప్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి తక్షణ సహాయం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ప్రకటించారు.యూనియన్ నేతలు సందీప్ కుటుంబానికి లభించాల్సిన ప్రయోజనాలు, సౌకర్యాలు సమయానుకూలంగా అందేలా కృషి చేస్తామన్నారు.మరోవైపు స్వర్ణ గ్రామం సిబ్బంది సందీప్ మరణంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయనతో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరూ ఈ దురదృష్టకర సంఘటన బాధాకరమని అన్నారు. సందీప్ అంత్యక్రియలు గురువారం ఉదయం తన స్వగ్రామమైన జి.కొండూరులో జరుగుతా యి.

## డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు యన్.టీ.ఆర్ బెస్ట్ టీచర్ అవార్డు-2026 ప్రదానం



**గిద్దలూరు,జూన్ 3 (వార్తాప్రభ) :** కొమరోలు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లినగరంలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేయు చున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు యన్.టీ.ఆర్ ట్రస్ట్ వారు ప్రదానం చేశారు. వీరు హిందీ విషయ నిపుణులు గా, స్టేట్ రిసోర్స్ పర్సన్ గా, టెక్స్ట్ బుక్ రైటర్ గా, డిస్ట్రిక్ట్ అకాడమిక్ ఫోరం మెంబర్ గా , గత 20 సంవత్సరాల నుంచి హిందీ సబ్జెక్టులో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన గురువుగా, అత్యాధునిక బోధనా పద్ధతులను పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయునిగా, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించే దాతగా, సామాజిక స్పృహ కల్గిన ఉపాధ్యాయుగా, విద్యారంగ అభివృద్ధికి వీరు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యన్.టీ.ఆర్ ట్రస్ట్ వారు టీచర్స్ కేటగిరిలో బెస్ట్ టీచర్ అవార్డు ప్రదానం చేశారు.,ఈ అవార్డు ను విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ గారి చేతుల మీదుగా ఒంగోలులో ఈరోజు అందుకోనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు, బంధు-మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. తనకు ఈ అవార్డు రావడం ఆనందాన్ని కలిగించిందని డాక్టర్ పిచ్చయ్య తెలిపారు.

## ఘనంగా ప్రజా ప్రేరణ నూతన పత్రిక ప్రారంభోత్సవం

● పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ చేతుల మీదుగా తొలి సంచిక ఆవిష్కరణ..





**మార్కాపురం,జూన్ 3 (వార్తాప్రభ) :** బీసీ భవన్ వేదికగా బీసీ నాయకుల సమక్షంలో "ప్రజా ప్రేరణ" నూతన పత్రిక ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ప్రజలకు నిష్పక్షపాత వార్తలు, సమాజానికి ఉపయోగపడే సమాచారాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ పత్రిక తొలి సంచికను ప్రముఖ బీసీ నాయకుడు పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పిన్నిక లక్ష్మీ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజా సమస్యలు, సామాజిక అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల గొంతుకను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే బాధ్యత మీడియాపై ఉందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే పత్రికగా ప్రజా ప్రేరణ ఎదగాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రేరణ పత్రిక ప్రజల విశ్వాసాన్ని సంపాదిస్తూ జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి, రాష్ట్ర స్థాయి నుంచి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని

## పేదల వెన్నంటే మెయిల్ కష్ణారెడ్డి...



**గుడ్లవల్లేరు,జూన్ 3 (వార్తాప్రభ) :** పేదల వెన్నంటే మార్గదర్శి పేరిట మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ఉంటున్నారని ఆ సంస్థ ప్రతినిధులు బి.చింతయ్య, రఘురామ్ అన్నారు. గుడ్లవల్లేరు మండలంలోని వెణుతురుమిల్లి గ్రామంలోని పీ4(పబ్లిక్--ప్రై వేట్--పీపుల్--పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా బంగారు కుటుంబానికి చెందిన గరికిపాటి లక్ష్మికి మార్గదర్శి మెయిల్ సంస్థ వారి ప్రోత్సాహకంతో ఇస్త్రీ బండిని బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు మిత్ర ఎస్.మేఘమాల, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెయిల్ కష్ణారెడ్డి పేదలకు అందిస్తున్న సేవలపై బంగారు కుటుంబ సభ్యులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## మున్సిపల్ వర్కర్స్ జేఏసీ లోగో ఆవిష్కరణ..

-లోగో రూపకర్త పల్లపు అనిల్ కు సత్కారం



**విజయవాడ, జూన్ 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ డ ఎంప్లాయిస్ ఐక్య కార్యాచరణ వేదిక ప్రథమ వార్షికోత్సవ సభ విజయవాడ ఏలూరు రోడ్ లోని లైన్స్ క్లబ్ భవనంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన ఐక్య కార్యాచరణ నేతలు, జిల్లా కన్వీనర్లు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ లోగో ONE TEAM- ONE VOICE - ONE GOAL ఆవిష్కరించి లోగో రూపకర్త రాష్ట్ర జేఏసీ ప్రచార కార్యదర్శి పల్లపు అనీల్ కుమార్ ను ఐక్య కార్యాచరణ నేతలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర చైర్మన్ పి. మహేష్ బాబు, జనరల్ సెక్రటరీ ఆర్ సత్యం, ట్రెజరర్ షేక్ కరిముల్లా, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. గురునాథం ఇతర రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల కన్వీనర్లు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు హాజరయ్యారు. సమన్వయకర్త- బి. శివ శంకర్, పి. రాజేష్ బాబు, ఎం. సతీష్ కుమార్, వై. జగదీష్ బాబు, వి. జైపాల్, కృష్ణ జిల్లా కన్వీనర్ మద్దాల ఈశ్వరరావు, గూడపాటి తిరుపతిరావు, గోళ్ళ ఫణీంద్ర, కె. దామోదర రావు, ఆర్. శ్రీనివాస రావు, ఎ. కిరణ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హెచ్‌పీసీఎల్ భద్రతపై సీపీ తనిఖీ!!

- అప్రమత్తతే రక్షణ
- భద్రతా ప్రమాణాలు మరింత పటిష్టం చేయాలి
- సీసీ కెమెరాలు, ఎమర్జెన్సీ ఏర్పాట్లపై సూచన






**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)** పరిశ్రమలు కేవలం ఉత్పత్తి కేంద్రాలు మాత్రమే కాదు... వేలాది కుటుంబాల జీవనాధారాలు. అలాంటి కీలక పారిశ్రామిక సంస్థల్లో భద్రత ఎంత పటిష్టంగా ఉంటే, ప్రజల భవిష్యత్తు అంత భద్రంగా ఉంటుందనే సందేశాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మరోసారి చాటిచెప్పారు. ఈ మేరకు బుధవారం కుందనపల్లి సమీపంలోని హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్)ను సందర్శించిన కమిషనర్, అక్కడ అమలు చేస్తున్న భద్రతా వ్యవస్థలను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు నుంచి అగ్నిప్రమాదాల నివారణ చర్యల వరకు ప్రతి అంశాన్ని పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతే ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్న ఆయన, సిబ్బంది ఎప్పటికప్పుడు మాక్‌డ్రిల్స్ నిర్వహిస్తూ సిద్ధంగా ఉండాలని సూచించారు. పరిశ్రమల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే హెచ్‌పీసీఎల్‌కు సంబంధించిన వాహనాల డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదాలకు కారణమవుతుందని హెచ్చరించారు. పరిశ్రమలు సురక్షితంగా ఉంటేనే కార్మికుల కుటుంబాలు ప్రశాంతంగా ఉంటాయని, ప్రజల భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. పరిశ్రమల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, భద్రత- ఈ మూడు సమపాళ్లలో సాగినప్పుడే సమాజం మరింత ముందుకు వెళుతుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రీ-ప్రైమరీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం!!

**జూన్ 9లోగా ఇన్స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులకు అప్లై చేయండి**

**తాత్కాలిక నియామకాలకు డీఈవో శారదా ప్రకటన**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)** పెద్దపల్లి జిల్లాలో ప్రాథమిక విద్యను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 విద్యా సంవత్సరానికి జిల్లాలోని 48 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో నూతనంగా ప్రీ-ప్రైమరీ తరగతులను ప్రారంభించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి.శారదా తెలిపారు. ఈ తరగతుల నిర్వహణ కోసం తాత్కాలిక ప్రాతిపదికన 10 నెలల గౌరవ వేతనంతో ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు, ఆయాల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానించారు. ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ లేదా సమాన అర్హతతో పాటు బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హత ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత అవసరమని తెలిపారు. స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత కల్పించే విధంగా గ్రామం, మండలం, జిల్లా ఆధారంగా ఎంపిక చేపట్టనున్నట్లు వెల్లడించారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 ఏళ్ల మధ్య ఉండాలని, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం వయో సడలింపులు వర్తిస్తాయని చెప్పారు. విద్యార్హతలు, వయస్సు, నివాస ధ్రువీకరణ పత్రాల ప్రతులతో కూడిన దరఖాస్తులను సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు జూన్ 9 సాయంత్రం వరకు సమర్పించాలని సూచించారు. ప్రీ-ప్రైమరీ విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి జి.శారదా కోరారు.

## డ్రైనేజీ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయండి

**అధికారులకు జోనల్ కమిషనర్ ఆదేశం**



**శేరిలింగంపల్లి,జూన్ 3 (వార్తాప్రభ):** మియాపూర్ సర్కిల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పెద్దకుడి చెరువు,పటేల్ చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసిన ఆయన, అనంతరం జాతీయ రహదారి వెంబడి అలాగే మియాపూర్ సర్కిల్‌లోని పలు కాలనీల్లో వర్షపు నీరు నిలిచిపోతున్న ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ డ్రైనేజీ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, వర్షపు నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.చెరువుల అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా,నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు.వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగ అధికారులతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ వ్యాఖ్యలపై వంశీకృష్ణ ఫైర్!!

- తెలంగాణపై ప్రేమ ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చింది?
- నాడు మౌనం వహించి, నేడు ప్రేమ ఒలకబోస్తారా?
- త్యాగాల తెలంగాణపై రాజకీయాలు వద్దు
- మాటలు కాదు.. చేతలే ముఖ్యం
- తెలంగాణ కోసం ఎవరు పోరాడారో ప్రజలకు తెలుసు
- కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజల పక్షమే
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ అనే పేరు వినగానే వేలాది కుటుంబాల కన్నీళ్లు, వందలాది అమరవీరుల త్యాగాలు, కోట్లాది ప్రజల ఆత్మగౌరవ పోరాటం గుర్తుకు వస్తుందని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడిని, నరేంద్ర మోదీని గతంలో తీవ్ర స్థాయిలో విమర్శించి, ఎన్నికలు రాగానే వారితోనే చేతులు కలిపి డిప్యూటీ సీఎం పదవి పొందిన అతను తెలంగాణకు న్యాయం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. తెలంగాణ కోసం పోరాటం జరిగినప్పుడు మీ గళం ఎక్కడ ఉంది? తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించిన సందర్భాల్లో ఎందుకు స్పందించలేదు? ముందుగా మీ రాజకీయ వైఖరికి సమాధానం చెప్పండి. తెలంగాణ ప్రజలకు ఎవరు మద్దతుగా నిలిచారో, ఎవరు అవసరానికి అనుగుణంగా మాటలు మార్చారో బాగా తెలుసు. తెలంగాణ ప్రజలు మాటలను కాదు, చేతలను నమ్ముతారు. తెలంగాణ గురించి ఇప్పుడు ప్రేమ చూపిస్తున్నామని చెప్పే వారి మాటలు ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ కోసం విద్యార్థులు తమ ప్రాణాలను అర్పించినప్పుడు, యువత వీధుల్లో ఉద్యమ జ్వాలలు రగిలించినప్పుడు, తల్లిదండ్రులు తమ పిల్లలను కోల్పోయి కన్నీరు మున్నీరైనప్పుడు తెలంగాణ పక్షాన నిలబడని వారు ఇప్పుడు తెలంగాణ కోసం మాట్లాడటం ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు వచ్చిన ప్రతిసారి మౌనం పాటించిన వారు, తెలంగాణకు అన్యాయం చేసిన శక్తులతో రాజకీయంగా చేతులు కలిపిన వారు నేడు తెలంగాణ ప్రేమ గురించి మాట్లాడటం ప్రజల భావోద్వేగాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. తెలంగాణను పాకిస్తాన్‌తో పోల్చిన వ్యాఖ్యలు వెలువడినప్పుడు స్పందించని వారు, తెలంగాణ యువత మనోభావాలు దెబ్బతిన్నప్పుడు నోరు మెదపని వారు ఇప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడతామని చెప్పడం నమ్మశక్యంగా లేదన్నారు. తెలంగాణ సాధన వెనుక ఉన్న ప్రతి కన్నీటి చుక్కకు, ప్రతి త్యాగానికి కాంగ్రెస్ పార్టీ సాక్ష్యమని, రాష్ట్ర ఆవిర్భావం కోసం చివరి వరకు పోరాడి తెలంగాణ కలను సాకారం చేసింది కాంగ్రెస్ పార్టీయేనని వంశీకృష్ణ పేర్కొన్నారు. పదవుల కోసం కాదు... ప్రజల కోసం. రాజకీయ లాభాల కోసం కాదు... తెలంగాణ గౌరవం కోసం కాంగ్రెస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, రాష్ట్ర హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, తెలంగాణ కోసం చేసిన త్యాగాలను ఎవరూ రాజకీయ అవసరాలకు ఉపయోగించుకోలేరని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు.

## న్యాయవాదుల రక్షణ చట్టం అమలు!!

- లాయర్ల రక్షణకు భరోసా
- తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం
- వృత్తిపరమైన సవాళ్లు - రక్షణ ఆవశ్యకత
- బార్ అసోసియేషన్ల హర్షాతిరేకాలు
- పెరగనున్న న్యాయవ్యవస్థపై విశ్వాసం







**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)**న్యాయవాదుల రక్షణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్, 2026, జూన్ 2, 2026 నుండి అమలులోకి వచ్చింది. న్యాయవాదులపై పెరుగుతున్న దాడులు, బెదిరింపుల నేపథ్యంలో ఈ చట్టం అమలులోకి రావడం న్యాయవాద వృత్తిలో ఉన్నవారికి, న్యాయం కోసం పోరాడే సామాన్యులకు ఒక పెద్ద ఊరటనిచ్చింది. ఇది కేవలం ఒక చట్టం కాదు, న్యాయం నిలబడటానికి, ధైర్యంగా తమ విధులను నిర్వర్తించడానికి న్యాయవాదులకు లభించిన ఒక భరోసా.గత కొన్నేళ్లుగా న్యాయవాదులు తమ వృత్తిపరమైన విధులను నిర్వర్తిస్తున్నప్పుడు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. కొన్నిసార్లు ప్రాణాలకు తెగించి కేసులను వాదించాల్సి వస్తుంది. అటువంటి పరిస్థితుల్లో వారికి రక్షణ కల్పించడం అత్యవసరం. ఈ చట్టం అమలులోకి రావడంతో, న్యాయవాదులపై దాడులు, వేధింపులు, బెదిరింపులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడతాయి. ఇది న్యాయవాదులు నిర్భయంగా తమ విధులను నిర్వర్తించడానికి దోహదపడుతుంది.

**బార్ అసోసియేషన్లు, న్యాయవాదుల హర్షం** ఈ చట్టం కోసం న్యాయవాద సంఘాలు చాలా కాలంగా పోరాడుతున్నాయి. వారి కృషి, పట్టుదల ఫలితంగా ఈ రోజు ఈ చట్టం వాస్తవ రూపం దాల్చింది. తెలంగాణ బార్ కౌన్సిల్ ఈ చట్టాన్ని ఘనంగా స్వాగతించింది. రాష్ట్రంలోని వివిధ బార్ అసోసియేషన్లు, న్యాయవాదులు ఈ నిర్ణయం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది న్యాయవాదుల సంక్షేమానికి, రక్షణకు ఒక మైలురాయిగా నిలుస్తుందని, తమ చిరకాల స్వప్నం నెరవేరిందని పలువురు సీనియర్ న్యాయవాదులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ చట్టం తమకు మరింత ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని ఇస్తుందని యువ న్యాయవాదులు అభిప్రాయపడుతున్నారు. న్యాయవాదులు సమాజంలో న్యాయం, సమానత్వం కోసం నిలబడేవారు. వారి రక్షణ సమాజ రక్షణతో సమానం. ఈ చట్టం అమలుతో, న్యాయవాదులు మరింత ధైర్యంగా, నిబద్ధతతో తమ విధులను నిర్వర్తిస్తారు. ఇది న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుతుంది మరియు న్యాయం అందరికీ అందుబాటులో ఉండేలా చేస్తుంది.

## సీతా రామాంజనేయ స్వామి దేవాలయం... నూతన కమిటీ ఎన్నిక.

**ఆలయ కమిటీ అధ్యక్షునిగా నవీన్ కుమార్ ఎన్నిక.**



**జవహర్ నగర్, జూన్ 3: (వార్తా ప్రభ)**మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ బాలాజీ నగర్ మార్కెట్లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని ఆలయ సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాలాజీ నగర్ లోని పేరు ప్రఖ్యాతలుగాంచిన ప్రముఖ ఆలయమైన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో దేవాలయ అభివృద్ధి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడం కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై సభ్యులు చర్చించారు. అనంతరం నూతన ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జమాల్ పూర్ నవీన్ కుమార్ ను ఆలయ కమిటీ అధ్యక్షునిగా దేశపతి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యతను అప్పగించిన ఆలయ కమిటీ సభ్యులకు రుణపడి ఉన్నానని తెలిపారు. దేవుని సేవలో మరింత జాగరుత తో వ్యవహరిస్తానని తెలిపారు. ఈ కమిటీలో గౌరవ సలహాదారులుగా కారంగుల శంకర్ గౌడ్, రాజు గౌడ్, అశోక్ గౌడ్, రాజేశం గుప్తా, నర్సింగరావు, సంతోష్ గుప్తా, మల్లేశం గౌడ్, ఆలయ కమిటీ సభ్యులుగా సుధాకర్ రెడ్డి, ఓం ప్రకాష్, నరసింహ, సందీప్, రాకేష్, నవీన్, గాయత్రి, చందు, కరుణాకర్, రజనీకాంత్, వెంకటేష్ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## 550 కోట్ల అంచనా వ్యయంతో భారీ ఫ్లైఓవర్ ప్రాజెక్టుకు సి.ఎం.చే త్వరలో శంకుస్థాపన.

**- అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ స్థల పరిశీలన**



**శేరిలింగంపల్లి,జూన్ 3 (వార్తాప్రభ):**మియాపూర్ చౌరస్తా నుంచి ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు రూ.530 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న భారీ ఫ్లైఓవర్ ప్రాజెక్టుకు త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన జరగనుందని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్న స్థలం,సభా ప్రాంగణ ఏర్పాట్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.మియాపూర్--ఆల్విన్ కాలనీ మధ్య 1,790 మీటర్ల పొడవుతో 6 లేన్ల ద్విముఖ ఫ్లైఓవర్, హఫీజ్‌పేట్ నుంచి మియాపూర్ వరకు 3 లేన్ల యూని డైరెక్షనల్ అండర్‌పాస్, బాచుపల్లి నుంచి ఆల్విన్ చౌరస్తా వరకు మరో 3 లేన్ల యూని డైరెక్షనల్ అండర్‌పాస్‌ను ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్నారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయిన అనంతరం మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్, బాచుపల్లి ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందన్నారు. ప్రయాణ సమయం, ఇంధన వ్యయం తగ్గి ప్రజలకు ఉపశమనం కలుగుతుందని చెప్పారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పనులు చేపట్టి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.రూ.2 వేల కోట్ల అభివృద్ధి పనులుశేరిలింగంపల్లి నియోజకవర్గంలో సుమారు రూ.2 వేల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని గాంధీ తెలిపారు.గచ్చిబౌలి ఐఐటీ జంక్షన్ వద్ద రూ.459 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణం,కాజాగూడ జంక్షన్ వద్ద రూ.220 కోట్లతో ఫ్లైఓవర్ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. లింగంపల్లి ఆర్‌వోబీ ఫ్లైఓవర్‌ను రూ.308 కోట్ల అంచనా వ్యయంతో త్వరలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.అదేవిధంగా 10 ఎకరాల్లో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల,కొండాపూర్,చందానగర్ ప్రాంతాల్లో రూ.100 కోట్లతో కోర్ అర్బన్ పాఠశాలల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఎంసీ కమిషనర్ సృజన, డీసీపీ రీతి రాజ్, జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డీసీ బాలకృష్ణ, ఏసీపీ రవికిరణ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీఎంసీ, హెచ్ఐసీటీఐ ప్రాజెక్టుల అధికారులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## టిజిఎస్ఆర్టిసి స్పెషల్ టూర్!!

- గోవాతో పాటు 8 పుణ్యక్షేత్రాల సందర్శన
- సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం
- టికెట్ ధర రూ.6,800 ఒక్కొక్కరికి
- గోదావరిఖని డిపో మేనేజర్ ఎం.నాగభూషణం




**పెద్దపల్లి/గోదావరిఖని: జూన్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ గోదావరిఖని డిపో ఆధ్వర్యంలో ప్రయాణీకుల కోసం ఒక అద్భుతమైన ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక బస్సు ద్వారా గోవాతో పాటు దేశంలోని ప్రముఖ 8 పుణ్యక్షేత్రాలైన హంపి, గోకర్ణ, మురుడేశ్వర్, ఉడిపి, ధర్మస్థల, కుక్కే సుబ్రహ్మణ్య, మంత్రాలయంలను ఒకే యాత్రలో సందర్శించే సువర్ణావకాశం లభిస్తుంది. ఈ టూర్ ప్యాకేజీ బస్సు వచ్చే వారం అనగా తేది 10-06-2026 (బుధవారం) రోజున మధ్యాహ్నం 1గంటలకు గోదావరిఖని డిపో నుండి ప్రయాణీకులతో బయలుదేరనుంది. ఈ మొత్తం ఆధ్యాత్మిక, వినోదాత్మక పర్యటన కాలవ్యవధి వారం రోజుల పాటు సాగుతుందని, నిర్దేశిత క్షేత్రాలన్నింటినీ చుట్టి వచ్చిన అనంతరం బస్సు సురక్షితంగా తిరిగి గోదావరిఖనికి చేరుకుంటుందని డిపో మేనేజర్ ఎం. నాగభూషణం అధికారిక ప్రకటనలో తెలిపారు. ఈ సుదీర్ఘ ప్రత్యేక యాత్రకు గాను పెద్దలకు ఒక్కొక్కరికి రూ. 6,800లుగా రవాణా ఛార్జీని నిర్ణయించడం జరిగింది. అయితే ప్రయాణ సమయం, బస చేసే రోజుల్లో భోజన, వసతి ఖర్చులను ప్రయాణీకులే స్వయంగా భరించాల్సి ఉంటుంది. ఈ అద్భుత యాత్రలో పాల్గొనడానికి ఆసక్తి ఉండి, సీట్లు రిజర్వేషన్ చేసుకోవాలనుకునే వారు, మరిన్ని పూర్తి వివరాలు తెలుసుకోవాలనుకునే భక్తులు, ప్రయాణీకులు వెంటనే డిపో సంప్రదింపు నంబర్లయిన 7013504982, 7382847596 లను సంప్రదించి తమ పేర్లను ముందస్తుగా నమోదు చేసుకోవాల్సిందిగా డిపో మేనేజర్ కోరారు.

## జేఏసీ ఆధ్వర్యంలో విజయవంతమైన మానవహారం.



**జవహర్ నగర్, జూన్ 3:(వార్తా ప్రభ)**కీసర సర్కిల్ జవహర్ నగర్ బాలాజీ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 9 గంటల నుండి 10:30 వరకు గబ్బిలాల పేటలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలని జేఏసి ఆధ్వర్యం లో వందలాదితో మానవ హారం చేయడం జరిగింది.జేఏసి కన్వీనర్ తోటపల్లి శంకర్ సిపిఐ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ మాజీ ఉప సర్పంచ్ రావల్ కోర్ నర్సింహాగౌడ్,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గడ్డం సదానందం,సిపిఐ దర్శణం యాద గిరి,సిపిఎం శివన్నారాయణ ,ముస్లీం వెల్ఫేర్ అసోసియేషన్ కాలేషా, పౌరస్పందన వేధిక సురేష్ కుమార్,టియుసిఐ వి ప్రవీణ్,ఐఎఫ్ టియు శివబాబు,ఐఎఫ్ టి యు షేక్ శావళి,చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి,పివోడబ్ల్యూ లక్ష్మి బాయి,స్వరూపక్క సావిత్రి సునీత,జయసుధ,మంజుల తదితరులు పాల్గొని ప్రసంగించారు.వాస్తవానికీ గబ్బిలాల పేట చుట్టు రాజీవ్ ఇందిరా నగర్,శాంతి నగర్,రాజీవ్ గాంది నగర్,జయశంకర్ నగర్,కేసిఆర్ నగర్,పాత గబ్బి లాలపేట లలో వందలాది మంది విద్యార్థులు ఉన్నారు.కానీ అక్కడ ప్రభుత్వ పాఠశాల లేదు.కేవలం రెండు గదులతోనే నిర్వహిస్తున్నా.అక్కడ ప్రజల అభిప్రాయం మేరకు జిల్లా కలెక్టర్ ఒక స్థలాన్ని ఏర్పాటు చేయగా స్థానికులు కొందరు తమ భూములని కోర్టుకు వెళ్ళి అడ్డు తగులుతుండటం మంచి పద్దతి కాదని అన్నారు.రాజు తలుచుకుంటే కొరడా దెబ్బలకు కొదవా అన్నట్లు ప్రభుత్వం మీన వేశాలు లెక్కించ కుండా వెంటనే ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయవచ్చు కదా, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయటం లేదని విమర్శించారు.వెంటనే స్థలాన్ని కేటాయించి గబ్బిలాల పేటలోనే పాఠశాలను ఏర్పాటు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమేరకు ప్రస్థుతానికి పై బస్తీలలో వేలాదిమందితో సంతకాలను సేకరించామని,వచ్చే వారంలో స్థానిక ప్రజా ప్రతినిదులను,జిల్లా యంత్రాంగాన్ని కలిసి వినతిపత్రం సమర్పిస్తామని,జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని,ప్రభుత్వం సకాలంలో స్పందించని యెడల సాధించు కునేంతవరకు పెద్ద యెత్తున పోరాటం చేస్తామని వెళ్ళడించారు.

## గుడిసెలు లేని తెలంగాణ నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం.

**కలెక్టర్ రాజర్షి షా**

**అదిలాబాద్ జూన్ 03 (వార్తా ప్రభ)**ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించే గ్రామ,వార్డుసభలను సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ విసి హాల్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామా,వార్డు సభల నిర్వహణ,ఏర్పాట్లు,జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలుపై ఆయన జిల్లా,మండల స్థాయి అధికారులతో ఆయన గూగుల్ మీట్ ద్వారా సుదీర్ఘ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా రేపటి నుంచి జూన్ 12 వరకు నిర్వహించ తలపెట్టిన 'గ్రామసభల'ను అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి లోపాలు జరగకుండా చూడాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనల మేరకు గుడిసెలు లేని తెలంగాణ నిర్మాణానికి అధికారులు కృషి చేయాలన్నారు.

# సంపాదకీయం

## ఇంకానా.. ?... సింపతీపైనే ఏపీ పాలిటిక్స్.. !



ఏపీలో ఇంకా సింపతీ పాలిటిక్సే నడుస్తున్నాయా? అంటే.. అవుననే సమాధానమే వినిపిస్తోంది. వాస్తవానికి రాజకీయాల్లో సింపతీ కావాల్సిందే. కానీ, అది కొన్ని కొన్ని సార్లు ఫలిస్తుంది.. మరికొన్ని సార్లు వికటిస్తుంది. ప్రజలు ఏది తమకు అనుకూలమని భావిస్తే.. అదే జరుగుతుంది. కానీ.. ప్రస్తుతం వైసీపీకి సింపతీ రాకుండా చేయాలన్న వ్యూహంతో కూటమి ప్రభుత్వం.. చంద్రబాబుకు సింపతీ రాకుండా చేయాలన్న లక్ష్యంతో వైసీపీ అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలోనే వైసీపీ నాయకులు.. పార్టీ అధినేత కూడా.. సంక్షేమ కార్యక్రమాలు సహా.. డీఎస్సీ వంటివాటిని తెరమీదికి తెచ్చారు. వాస్తవానికి సంక్షేమ కార్యక్రమాలు బాగానే వర్కవుట్ అవుతున్నాయి. కానీ, లోపాల ను వెతికి మరీ.. వైసీపీ నాయకులు కూటమి సర్కారును టార్గెట్ చేస్తున్నారు. దీనివల్ల తమకు మేలు జరుగుతుందని అనుకుంటున్నారు. కానీ, ప్రజలకు కూడా ఒక ఆలోచనా విధానం అయితే ఉంటుంది. వారు కూడా సంక్షేమంపై ఒక నిర్దేశిత అంచనాతో ఉన్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ ఎంచుకున్న సింపతీ పాలిటిక్స్ ఏమేరకు వర్కవుట్ అవుతాయన్నది ప్రశ్న. ఇక, టీడీపీ విషయానికి వస్తే.. జగన్‌ను తిట్టడమే పనిగా పెట్టుకుంది. తద్వారా .. జగన్‌కు ప్రజల్లో సింపతీ రాకూడదన్నది టీడీపీ నాయకుల లక్ష్యంగా కనిపిస్తోంది. విధానపరమైన అంశాలపై వైసీపీ విమర్శలు చేస్తే.. దానికి కౌంటర్లు ఇవ్వడం వరకు తప్పులేదు. కానీ.. లేనిపోని వ్యాఖ్యలు చేస్తే.. ప్రజల్లో దీనికి వ్యతిరేక భావన ఏర్పడుతుంది. ఫలితంగా.. అది బూమరాంగ్ అవుతుంది. గతంలో సింపతీ పాలిటిక్స్ విషయంలో వైసీపీకి, టీడీపీకి కూడా అనుభవం ఉంది. చంద్రబాబును తిట్టినా.. జగన్‌కు ప్రజలు ఓటేయలేదు. జగన్‌పై విమర్శలు చేసినా.. 2019లో టీడీపిని పట్టించుకోలేదు. కేవలం పాలనను చూసి..అమలు చేస్తున్న పథకాలను చూసి.. ప్రత్యర్థులు ఇస్తున్న హామీలను గమనించే ప్రజలు ఓటేస్తున్న విషయం 2024 ఎన్నికల్లో స్పష్టమైంది. సో.. ఇప్పటికీ సింపతీని నమ్ముకుంటామంటే.. అది బూమరాంగే అవుతుంది తప్ప.. కలిసి వచ్చే అవకాశం కనిపించడం లేదని పరిశీలకులు చెబుతున్నారు.

# కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించండి!

**విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా**



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరంలో రోజు రోజుకు జన సాంద్రత పెరిగి చెత్త సేకరణ కూడా ఎక్కువగా ఉంటుంది. కానీ పెరుగుతున్న జనాభా, నగర విస్తీర్ణకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య మాత్రం పెరగటం లేదని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా విమర్శించారు. బుధవారం కాబేలా సెంటర్ 45వ డివిజన్ లోని సానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరం రాజధాని ప్రాంతం అవటంతో ప్రతిరోజు ఏదో ఒక ప్రభుత్వ కార్యక్రమాలు ఉంటున్నాయని, దీంతో పారిశుధ్య కార్మికులకు అదనంగా బాధ్యతలు కూడా పెరుగుతున్నాయని అన్నారు. నగరంలో ప్రతినిత్యం జన సాంద్రత పెరగిపోవడంతో పారిశుధ్య బాధితులకు కూడా పెరిగిపోతున్నాయని అన్నారు. కానీ పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను మాత్రం పెంచటం లేదని విమర్శించారు. పారిశుద్ధ్య కార్మికులు రిటైర్మెంట్ అయిన, చనిపోయిన, అనారోగ్య కారణాలతో ఖాళీ అయిన వారి సంఖ్యలో ప్రజా ప్రతినిధుల కోట అని కొత్తవారిని తీసుకుంటే వారు సక్రమంగా పనులకు రావటం లేదని అన్నారు. పెరిగిన జన సాంద్రత కి అనుగుణంగా వెంటనే కార్మికుల సంఖ్యను పెంచాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్ వి ఎస్ చలం తదితరులు ఉన్నారు.

# బుద్దా వెంకన్న కి సత్కారం



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మాజీ ఎమ్మెల్సీ,టీడీపీ జాతీయ ఉప అధ్యక్షులు గా నియమించబడిన బుద్ధ వెంకన్న ని వారి స్వగృహం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర మర్యాద పూర్వకంగా కలుసుకొని తెలుగుదేశం పార్టీ కి నిరంతరం కృషి చేస్తున్న బుద్ధ వెంకన్న ని అభినందించి సత్కరించారు,భవిశ్యత్ లో మరియెన్నో ఉన్నత స్థాయి పదవులు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ లు వేగి పరమేశ్వరావు,బూదాడ శ్రీను,మల్ల రవికుమార్,ఆళ్ల మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వీఎంసి కు సేవలందించి పదవి విరమణ అయిన ఉద్యోగులకు కమిషనర్ ధ్యానచంద్ర ఘన సన్మానం





**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థలో సుదీర్ఘకాలం పాటు వివిధ విభాగాల్లో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులను వీఎంసి కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర బుధవారం ఉదయం ప్రధాన కార్యాలయం లో గల తమ ఛాంబర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు శాలువాలు కప్పి, మొక్కలను అందజేసి వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల మరియు పారిశుద్ధ్య, ఇంజినీరింగ్, నీటి సరఫరా తదితర విభాగాల సమర్థ నిర్వహణలో ఉద్యోగులు అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. తమ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి సంస్థకు మంచి పేరు తీసుకువచ్చిన ప్రతి ఉద్యోగి వీఎంసి కుటుంబంలో విలువైన సభ్యుడని అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో సంతోషకరమైన జీవితం గడపాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఉద్యోగ జీవితంలో సంపాదించిన అనుభవాన్ని సమాజానికి ఉపయోగపడేలా వినియోగించాలని సూచించారు.మే 31, 2026 నెలలో పదవీ విరమణ పొందిన ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు జి. సామ్రాజ్యం, ఎస్. ప్రభాకరరావు, శానిటరీ మైస్త్రీ ఎం.ఎం. ఖురేష్, రికార్డ్ అసిస్టెంట్ డి.వై. విశ్వేశ్వరరావు, పీహెచ్ వర్కర్ కె. పేటూరు, మజ్దూర్ పి. రాముడు, హెల్పర్ ఎం. డేనియల్ లను ఈ సందర్భంగా సన్మానించారు.

# మధురానగర్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్"




**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మధురానగర్‌లో నిర్వహించిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో అధికారులు స్వయంగా కాలువల పరిశుభ్రత పనుల్లో పాల్గొని ఆదర్శంగా నిలిచారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కాలువల్లో పేరుకుపోయిన పూడిక, చెత్తను తొలగించి నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, ఈఈ–2 గోపాలకృష్ణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్ స్వయంగా పని ముట్లు పట్టుకొని సైడ్ కాలువలు సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. మధురానగర్‌లోని ప్రధాన కాలువలు, అంతర్గత డ్రైన్లలో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, పూడికను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా, దోమల వ్యాప్తిని నివారించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా చీఫ్ ఇంజనీర్ ఇన్చార్జ్ పి. సత్యకుమారి మాట్లాడుతూ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని, చెత్తను కాలువల్లో వేయకుండా నగరపాలక సంస్థ ఏర్పాటు చేసిన పారిశుధ్య వ్యవస్థను వినియోగించాలని అధికారులు కోరారు. నగరాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, ప్రజారోగ్యం సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఐదుగురు బాధితులకు రూ 18 లక్షల 57 వేల విలువైన ఎల్ ఓ సీ పత్రాలు అందజేత




**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) లను బుధవారం ఎన్డీఏ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్లు బుల్లా విజయ్ కుమార్, అత్తలూరి ఆదిలక్ష్మీ పెదబాబు ,దుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు సభ్యుడు అవ్వారు బుల్లబ్బాయి, కూటమి నేతలతో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు. 48వ డివిజన్ ,వాగు సెంటర్ కు చెందిన ఈ సింహాచలం ( 70) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది ఆమెకు శస్త్ర చికిత్స చేయాలని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతోఎల్ ఓ సీ కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 5 లక్షల ఎల్ ఓ సీ పత్రాన్ని బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు..త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీను అందజేయడంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా చౌదరి కు కృతజ్ఞతలు తెలిపారు. 48వ డివిజన్, చిట్టినగర్ కు చెందిన బెవర అప్పల నరసమ్మ (66) గర్భాశయ సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల ఎల్ ఓ సీ ను అందజేశారు. 48 వ డివిజన్ చిట్టినగర్ కు చెందిన ఆనంద్ (38) రోడ్డు ప్రమాదంలో గాయపడి మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ ఎల్ ఓ సీ ను బాధితుడికి అందజేశారు. 46 వ డివిజన్, సిండికేట్ బ్యాంక్ కాలనీ కు చెందిన కొమ్మోజు వరలక్ష్మి ( 44) గర్భాశయ సమస్య తో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 3 లక్షల 98 వేల ఎల్ ఓ సీ ను అందజేశారు.అదే విధంగా 38 వ డివిజన్ కుమ్మరిపాలేం సెంటర్ కు చెందిన పీ జరీనా (22) మూత్రపిండాల సమస్యతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 3 లక్షల 7 వేల ఎల్ ఓ సీ ను అందజేశారు. కూటమి నేతలు వేవిన నాగరాజు, దేవిన హరి ప్రసాద్, ఏలూరు సాయి శరత్, దుక్కా దుర్గారావు, జి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు..

# మహిళల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

**బెంజ్ సర్కిల్ పింక్ టాయిలెట్‌ను పరిశీలించిన ఎస్‌బీఎం డైరెక్టర్ సురభి మాలిక్ ఐఏఎస్**




**విజయవాడ పశ్చిమజూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్) డైరెక్టర్ సురభి మాలిక్, ఐఏఎస్ బుధవారం విజయవాడ నగరంలోని బెంజ్ సర్కిల్ వద్ద గల పింక్ టాయిలెట్‌ను సందర్శించి అక్కడ మహిళలకు అందుబాటులో ఉన్న ప్రత్యేక సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మహిళల పరిశుభ్రత, భద్రత, ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలోని సదుపాయాలపై ఆమె వివరాలు తెలుసుకున్నారు.పింక్ టాయిలెట్‌లో ఏర్పాటు చేసిన ఫీడింగ్ రూమ్, శానిటరీ న్యాప్‌కిన్ వెండింగ్ మెషీన్, వినియోగించిన న్యాప్‌కిన్లను శాస్త్రీయంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ఇన్సినిరేటర్, చేతులు శుభ్రం చేసుకునే హ్యాండ్‌వాష్ సదుపాయాలు, అద్దాలు (మిర్రర్స్), పరిశుభ్రమైన మరుగుదొడ్లు, తదితర అంశాలను ఆమె పరిశీలించారు. మహిళలు, బాలింతలు మరియు బాలికలకు అనుకూలంగా రూపొందించిన సౌకర్యాల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సురభి మాలిక్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాల్లో భాగంగా మహిళలకు గౌరవప్రదమైన, సురక్షితమైన మరియు పరిశుభ్రమైన పారిశుధ్య సౌకర్యాలను అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో మహిళల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేస్తున్న పింక్ టాయిలెట్లు వారి ఆరోగ్యం, పరిశుభ్రత మరియు భద్రతకు దోహదపడుతున్నాయనితెలిపారు. .విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పింక్ టాయిలెట్ల నిర్వహణ, పరిశుభ్రత ప్రమాణాల అమలు, మహిళా అనుకూల సదుపాయాల కల్పన వంటి అంశాలను ఆమె అభినందించారు. ప్రజలకు నాణ్యమైన పారిశుధ్య సేవలు అందించడంలో నగరపాలక సంస్థలు మరింత కృషి చేయాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జునరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, అసిస్టెంట్ ఇంజనీర్ ఇంచార్జ్ చందు, స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధులు, ఇంజినీరింగ్ మరియు శానిటేషన్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితుడి కుటుంబానికి ఎల్ ఓ సీ అందజేత




**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లేటర్ ఆఫ్ క్రెడిట్) ను బుధవారం ఎన్డీఏ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, టీడీపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి పచ్చవ మల్లికార్జున తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ అందజేశారు..42 వ డివిజన్ భవానిపురం కు చెందిన కేశవ రమేష్ (57) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు .. అతనికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 5 లక్షల ఎల్ ఓ సీ ను అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో బాధితుడి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా కు కృతజ్ఞతలు తెలిపారు..

# ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి



**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం వీఎంసి ప్రధానకార్యలం ముందు ఉన్న నర్సరీ వద్ద ఎస్ఎన్‌జీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మజ్జిగ పంపిణీ మరియు మొక్కల నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజల ఆరోగ్య సంరక్షణకు దోహదపడే మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అలాగే భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యత వంటి అంశాలపై స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కమిషనర్ పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేసినప్పుడే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎన్‌జీ ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి కందుల శారదా వాణి ప్రసాద్, సభ్యులు వంశీ, తోట ఆదిత్య విజయ్ రాజ్, షేక్ భాషా, వల్లభనేని వాణి, షేక్ చాంద్, పద్మజ, షా న్యూస్ ప్రతినిధి హుమాయూన్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య మెరుగైన చర్యలు పరిశీలించిన మాజీ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు





**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పనులకు జోడెడ్ల లాగా ఎమ్మెల్యే సుజనా చౌదరి , ఎమ్ పికేసినేని చిన్ని పాటుపడుతున్నారు. వారి సూచనలతో బుధవారం ఉదయం 53 వ,డివిజనులో గణపతిరావు రోడ్డు కృష్ణవేణి క్లాత్ మార్కెట్ వద్ద సుమారు 20 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న మెకానికల్ ఎస్కులేటర్ స్క్రీన్ ను జనసేన మాజీ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు పరిశీలించారు. వి ఎమ్ సి సిబ్బందికి కొన్ని సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ ఈ మున్నీరు మరియు కాంట్రాక్టర్ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# వీఎంసి ఉద్యోగి కుటుంబానికి రూ.10 లక్షల బీమా చెక్కు అందజేత



**విజయవాడ పశ్చిమ జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ మరణించిన శ్రీమతి ఆవుల వెంకటేశ్వరమ్మ కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాలరీ ప్యాకేజీ స్కీం కింద మంజూరైన రూ.10 లక్షల బీమా చెక్కును బుధవారం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం. ప్రధాన కార్యాలయంలోని తమ ఛాంబర్ లో అకౌంట్ ఆఫీసర్ బి.సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో వెంకటేశ్వరమ్మ కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగుల కోసం బ్యాంకులు అందిస్తున్న బీమా సదుపాయాలు వారి కుటుంబాలకు కష్టకాలంలో అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. దివంగత వెంకటేశ్వరమ్మ నగరపాలక సంస్థకు అందించిన సేవలను స్మరించుకుంటూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ శ్రీపాద శివరావు, బ్యాంకు అధికారులు, ఆవుల అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# అంతే కదా!!

కాదు మేలు ప్రతీకారం
మితిలేని అహంకారం
ఆదిలోనే వదిలితే
జీవితమంతా క్షేమం
చేయాలి మనస్ఫూర్తిగా
అందరికీ ఉపకారం
జీవించాలి గొప్పగా
అందించాలి సహకారం
చూపాలి మమకారం
వదలాలి తృణీకారం
తలపెట్టరాదు ఎన్నడు
ఎవ్వరికీ అపకారం
మానాలి ధిక్కారం
తరమాలి ఛీత్కారం



సద్గుణాలు ఉంటేనే
ఎంతైనా ఉపయోగం

–గద్వాల సోమన్న,
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

## వార్తప్రభ దినపత్రిక రిపోర్టర్ గడ్డం రాంబాబు యాదవ్ కోరిక మేరకు

# గాలివాన బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ అండ

**జిల్లా నిర్వహణ కమిటీ సభ్యులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సహాయక చర్యలు బాధిత కుటుంబాలకు తార్పాలిన్ పట్టాలు, నగదు సహాయం పంపిణీ.**



**జగ్గయ్యపేట జూన్ 03 (వార్తప్రభ)** ఇటీవల కురిసిన భారీ గాలివానకు పట్టణం లోని ఆర్టీసీ కాలనీ వాసుల ఇళ్ల పైకప్పులు లేచిపోయి, పూరిళు దెబ్బతిని తీవ్ర ఇబ్బందులు పడుతున్న పలు పేద కుటుంబాలను స్థానిక వార్డు సభ్యులు వార్తప్రభ దినపత్రిక రిపోర్టర్ గడ్డం రాంబాబు యాదవ్ కోరిక మేరకు ఆదుకునేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగ్గయ్యపేట సబ్ బ్రాంచ్ ఆపన్నహస్తం అందించింది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా నిర్వహణ కమిటీ సభ్యులు కర్లపాటి వెంకట శ్రీనివాసరావు, జగ్గయ్యపేట సబ్ బ్రాంచ్ అధ్యక్షులు గొగుశెట్టి వెంకట మహేష్ మరియు సభ్యులు బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి బాధిత కుటుంబాలకు అత్యవసర సహాయాన్ని అందజేశారు.గాలివాన ధాటికి నివాసాలు పూర్తిగా దెబ్బతిన్న లబ్ధిదారులకు రెడ్ క్రాస్ మరియు ఇతర సంస్థల తరఫున టార్పాలిన్ పట్టాలను పంపిణీ చేయడంతో పాటు తక్షణ ఆర్థిక సహాయాన్ని కూడా అందజేశారు.ఇల్లు తీవ్రంగా దెబ్బతిన్న ఉప్పె నాగరాజు కుటుంబానికి ఐదవ వార్డ్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ రూ. 5,000, మానేపల్లి బ్రహ్మం రూ. 1,000 చొప్పున కలిపి మొత్తం రూ. 6,000 ఆర్థిక సహాయాన్ని, కె. వీరబాబు కుటుంబానికి లయన్స్ క్లబ్ సౌజన్యంతో రూ. 5,000 నగదు సహాయాన్ని,కాసర్ల వెంకమ్మ కుటుంబానికి కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ. 2,000 ఆర్థిక సహాయన్ని అందజేశారు. షేక్ ఇమాం సాహెబ్ కుటుంబానికి మానవతా దృక్పథంతో కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ తరఫున రానున్న మాసంలో కూడా మరో రూ. 2,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తామని కర్లపాటి వెంకట శ్రీనివాసరావు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.అనంతరం కలిదిండు మల్లేశ్వరి, కొంకాల ఇందు, కాటుబోయెన ముత్తయ్య, షేక్ ఇమాం సాహెబ్, కాసర్ల వెంకమ్మ, కె వీరబాబు, ఉప్పె నాగరాజులకు పైకప్పుల రక్షణ నిమిత్తం తార్పాలిన్లను అందజేశారు.ఈ సందర్భంగా కర్లపాటి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల సర్వస్వం కోల్పోయిన పేద కుటుంబాలను సమయానికి ఆదుకోవడమే ఇండియన్ రెడ్ క్రాస్ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. బాధితులకు భరోసా కల్పించేందుకె తక్షణ సహాయాన్ని అందించామన్నారు. రానున్న మాసాల్లో కూడా నిస్సహాయ స్థితిలో ఉన్న కుటుంబాలకు ఈ సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని తెలిపారు.ఈ మానవతా కార్యక్రమంలో రెడ్ క్రాస్ అధ్యక్షులు గొగుశెట్టి వెంకట మహేష్, సభ్యులు మానేపల్లి బ్రహ్మం, గుండాల నారాయణ రెడ్డి, కె. కరుణాకర్, ఐదవ వార్డ్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, స్థానిక వార్డు సభ్యులు వార్తప్రభ దినపత్రిక రిపోర్టర్ గడ్డం రాంబాబు యాదవ్ మరియు పలువురు ప్రముఖులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

# పెరుమాళ్ళపాడు లో మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్

**ఆత్మీయత అనురాగాల మధ్య చిన్ననాటి జ్ఞాపకాలు ఆయనకు శాలువా కప్పి సత్కరించిన మాదాల జనార్ధన్ నాయుడు**





**చేజర్ల జూన్ 03 (వార్తాప్రభ)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ నాయుడు బుధవారం నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని పెరుమాళ్ళపాడు గ్రామానికి బుధవారం విచ్చేయడం జరిగినది.ఈ సందర్భంగా మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ మాట్లాడుతూ వేమన కామాక్షమ్మ మే 22 తేదీన స్వర్గస్తులైన సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆమె జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఆమె పెద్దకర్మ సందర్భంగా ఈ పెరుమాళ్ళ పాడు గ్రామానికి విచ్చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఆమె గురించి మాట్లాడుతూ ఆమె మా మేనత్త అని చెప్పి మాకు అన్ని విధాల ఆప్తురాలు అని తెలిపారు.అలాగే ఆమె చిన్నప్పటి నుండి మమ్ములను ఆలనా పాలన చూస్తూ మాకు పెద్దదిక్కుగా ఉండేదని ఇవాళ ఆమె మరణం మాకు చాలా తీరని లోటు అని తెలిపారు.ఈ సందర్భంగా పెరుమాళ్లపాడు లో ఆయనను వారి ముఖ్య అనుచరులు బంధువులు ఆయనను సాదరంగా ఆహ్వానించి ఆత్మీయంగా పలకరించారు.మాదాల జనార్ధన్ నాయుడు ఆయనను ఘనంగా శాలువా కప్పి సత్కరించడం జరిగినది.ముందుగా ఆయన వేమన కామాక్షమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాదాల జనార్ధన్ నాయుడు మాదాల కమలేష్ పోతుగుంట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముగింపు దిశగా శిక్షణ శిబిరాలు



**ఆత్మకూరు జూన్ 3 (వార్తాప్రభ)** మర్రిపాడులో గత నెల 28వ తేదీన గ్రంథాలయాల్లో ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరాలు చివరి దశకు చేరుకున్నాయని లైబ్రేరియన్ తెలియజేశారు.శిబిరాల 37వ రోజు మర్రిపాడు గ్రంథాలయంలో హాజరైన విద్యార్థులకు చార్టుల ద్వారా జనరల్ నాలెడ్జ్ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది అనంతరం మర్రిపాడు గ్రామానికి చెందిన తెలుగు ఉపాధ్యాయుడు మాలపాటి మల్లంకొండయ్య విద్యార్థులకు తెలుగు ఉక్తలేఖనం పద ఉచ్చరణ సులభంగా తెలుగు నేర్చుకోవడం పై అవగాహన కల్పించడం జరిగింది.విరామం తర్వాత ఆంగ్ల కథల పుస్తకాలు పఠనం చేయించి కొన్ని వ్యాయామాలను ప్రాక్టీస్ చేయించడం జరిగింది.

# శ్రీ వేద ఇంగ్లీష్ మీడియం పాఠశాలరద్దు అనేది అవాస్తవం



**రౌతులపూడి మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రౌతులపూడి మండలం శ్రీ వేద ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం కరెస్పాండెంట్ అల్లు సత్తిబాబుఎనుమల కోటు బాబు అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ తమ పాఠశాల పై కొన్ని పత్రికల ద్వారా వచ్చిన వార్తలలో పాఠశాల రద్దు అనే శీర్షిక అవాస్తవం అని యాజమాన్యం తెలిపింది.2018 సంవత్సరంలో మహర్షి సొసైటీ వారికి శ్రీ వేద స్కూలు యాజమాన్యానికి సైట్ ఓనర్ జిగిరెడ్డి మహాలక్ష్మి నాయుడు అప్పటి సొసైటీ చైర్మన్ గా ఉన్నా అంబటి వెంకటేశ్వరరావుకి 20 సంవత్సరములకు లీజు తుని రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తద్వారా 20 18 నుండి 20 28 సంవత్సరం వరకు ఈ లీజు కంటిన్యూగా పర్మిషన్ పొంది ఉన్నతంగాను శ్రీ వేద స్కూలు మహర్షి ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా మాత్రమే కంటిన్యూ అవుతుందని కావున పిల్లలు తల్లిదండ్రులు అధైర్యపడవద్దని వీటిపై ఎటువంటి విచారణకైనా సిద్ధంగా ఉందని ఈ విషయాన్ని ప్రజలకు , విద్యార్థుల తల్లిదండ్రులు గమనించాలన్నారు.

# వెన్నుపోటుకు రెండు సంవత్సరాలు పోస్టర్‌ను ఆవిష్కరించిన తన్నీరు నాగేశ్వరరావు




**జగ్గయ్యపేట జూన్ 3 (వార్తప్రభ)** పట్టణం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు నాయకులతో కలిసి వెన్నుపోటుకు రెండు సంవత్సరాలు పోస్టర్‌ను జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల పేరుతో మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయాలు, ఉద్యోగ అవకాశాలు అందకపోవడంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకపోవడం ప్రజలకు వెన్నుపోటు పొడిచినట్టేనని ఆయన అన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అమలైన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ వెన్నుపోటుకి నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రేపు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో మండల కేంద్రాల్లో స్థానిక ప్రజలు పార్టీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ నిరసన కార్యక్రమానికి ప్రజలు మద్దతుని కోరారు.జగ్గయ్యపేట నియోజకవర్గం లోని వత్సవాయి, జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మండల కేంద్రాల్లో రేపు వెన్నుపోటు కి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేసిన నేపథ్యంలో ఈ నిరసన కార్యక్రమం జరుగును అని తెలియజేశారు.అదే విధంగా జూన్ 8 9 తేదీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు జరుగుతాయని, జూన్ 12వ తారీకు రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం తెలియజేయడం జరుగుతుందని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, సూపర్ సిక్స్ పథకాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు ఆనకట్ట మరమ్మత్తుల నిధులు వెంటనే మంజూరు చేయాలి

**జలవనరుల శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**వత్సవాయి జూన్ 3 (వార్తప్రభ)** జగ్గయ్యపేట శాసనసభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బుధవారం విజయవాడలోని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పోలంపల్లి మున్నేరు ఆనకట్టకు సంబంధించిన అత్యవసర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పోలంపల్లి మున్నేరు ఆనకట్ట ప్రస్తుత పరిస్థితిని మంత్రివర్యులకు వివరించారు. ఆనకట్టకు అవసరమైన శాశ్వత మరమ్మత్తుల కోసం ఇప్పటికే ప్రతిపాదించిన రూ.21.50 కోట్ల నిధులను తక్షణమే మంజూరు చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్నేరు ఆనకట్టపై ఆధారపడి జగ్గయ్యపేట, పెనుగంచిప్రోలు మరియు వత్సవాయి మండలాలకు చెందిన సుమారు 30 వేల ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందుతున్న నేపథ్యంలో, ఆనకట్ట బలోపేతం అత్యంత అవసరమని వివరించారు.ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ సమీపిస్తున్న తరుణంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆనకట్ట మరమ్మత్తులు పూర్తయ్యే వరకు తాత్కాలిక రక్షణ చర్యలుగా రింగ్ బండ్లు నిర్మించేందుకు అవసరమైన అనుమతులను కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. రింగ్ బండ్లు నిర్మించడం ద్వారా వరదల ప్రభావం తగ్గి, ఆనకట్ట భద్రతతో పాటు రైతుల సాగునీటి అవసరాలు కూడా నిరాటంకంగా కొనసాగుతాయని తెలిపారు.మున్నేరు ఆనకట్ట పరిధిలోని వేలాది మంది రైతుల జీవనాధారం వ్యవసాయమేనని, ఆనకట్ట మరమ్మత్తులు ఆలస్యం అయితే సాగునీటి సరఫరాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రివర్యులకు వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిధుల మంజూరు, పరిపాలనా అనుమతులు మరియు సాంకేతిక ఆమోదాలు త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే వినతిపై సానుకూలంగా స్పందించిన జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.మున్నేరు ఆనకట్ట బలోపేతం ద్వారా మూడు మండలాలకు చెందిన రైతాంగానికి దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూరుతుందని, ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్నేరు డ్యామ్ చైర్మన్ పొన్నం బాలాజీ, వైస్ చైర్మన్ చిట్లూరి మౌళిశ్వరరావు, తోట నాగమల్లేశ్వరరావు, ఉప్పుకొండూరి గురు ప్రసాద్, సూరంపల్లి అప్పారావు, అబ్బూరి వెంకటేశ్వరరావు, దేవినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కువైట్ నరకయాతన నుంచి భాగ్యవతికి విముక్తి

**ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో స్వగ్రామానికి సురక్షితంగా చేరిన బాధితురాలు**



**చంద్రగిరి, మే 30 :(వార్తా ప్రభ ప్రతినిధి)** :బతుకుదెరువు కోసం కువైట్ వెళ్లిన ఓ పేద మహిళ ఏజెంట్ మోసానికి గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఘటనలో, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చొరవతో ఆమె సురక్షితంగా స్వగ్రామానికి చేరుకుంది. చంద్రగిరి మండలం తొండవాడ పంచాయతీ గోపాలపురానికి చెందిన భాగ్యవతి కుటుంబ పోషణ కోసం కొన్ని నెలల క్రితం కువైట్‌కు వెళ్లింది. అయితే ఉద్యోగం కల్పిస్తానని చెప్పిన ఏజెంట్ ఆమెను అక్కడి యజమానులకు అప్పగించి చేతులు దులుపుకోవడంతో, ఆమె తీవ్ర వేధింపులకు గురైంది.తనకు ఎదురవుతున్న కష్టాలను వివరిస్తూ భాగ్యవతి సామాజిక మాధ్యమాల ద్వారా సహాయం కోరిన వీడియో వైరల్ కావడంతో, తొండవాడ టీడీపీ నాయకుడు పులికంటి మోహన్ రెడ్డి ఈ విషయాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యను రాష్ట్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తక్షణ స్పందనతో ఏపీ ఎన్నార్టీ అధికారులు రంగంలోకి దిగారు.కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి భాగ్యవతిని యజమాని బారి నుంచి విడిపించి స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేశారు. కువైట్ నుంచి బయలుదేరిన భాగ్యవతి బెంగళూరు విమానాశ్రయానికి చేరుకోగా, అక్కడికి వెళ్లిన స్థానిక నాయకులు ఆమెను స్వాగతించి ప్రత్యేక వాహనంలో స్వగ్రామానికి తీసుకువచ్చారు. తెల్లవారుజామున ఆమె సురక్షితంగా ఇంటికి చేరుకుంది.అర్ధరాత్రి దాటినా ఎమ్మెల్యే పులివర్తి నాని నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తూ బాధితురాలి క్షేమ సమాచారం తెలుసుకుంటూ ఉండటం విశేషం. అనంతరం ఫోన్ ద్వారా భాగ్యవతి, ఆమె కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.తనను రక్షించి స్వదేశానికి తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి భాగ్యవతి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు, తొండవాడ గ్రామ కూటమి నాయకులైన గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉమాపతి రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ అయ్యప్ప, సీనియర్ నాయకులు శంకరయ్య యాదవ్, గోపాలపురం తులసిరామ్, బూత్ ఇన్‌ఛార్జ్ బాలకిషోర్, మండల పార్టీ సెక్రటరీ కోదండరామిరెడ్డి (కోటి), గ్రామ కమిటీ జనరల్ సెక్రటరీ రాఘవేంద్రలు భాగ్యవతిని, ఆమె కుటుంబ సభ్యులను నేరుగా కలిసి ధైర్యం చెప్పారు.

# రెడ్డిగూడెం లో మధ్యాహ్న భోజన సిబ్బందికి శిక్షణ కార్యక్రమం





**రెడ్డిగూడెం జూన్ 3 (వార్తాప్రభ ప్రతినిధి ):**రెడ్డిగూడెం మండలం , రెడ్డిగూడెంగ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ సపోర్టెడ్ బై టాటా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకానికి సంబంధించిన కుక్‌లు మరియు హెల్పర్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.శిక్షణలో మధ్యాహ్న భోజన తయారీ, పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార నాణ్యత, విద్యార్థులకు పోషకాహారం అందించే విధానాలపై సిబ్బందికి ఎమ్ ఈ ఓ -1 కే .శంకరరావు మరియు ఎమ్ ఈ ఓ -2 పి రమేష్ బాబు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వి సి ఎఫ్ ప్రతినిధి సి హెచ్,దివ్య శ్రీ ఫోర్టిఫైడ్ రైస్ యొక్క విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఐ ధర్మశీల మరియు ఎమ్ ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన విద్య



**చేజర్ల జూన్ 03 (ఆంధ్రప్రభ)** స్త్రీ మరియు శిశు సంక్షేమ ఆధ్వర్యంలో 1.06.2026 నుండి 20.06.2026 వరకు అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమం ప్రతి అంగన్వాడీ కేంద్రాల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని ఐసిడిఎస్ చేజర్ల సెక్టార్ సూపర్వైజర్ ఎం.పద్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే 3 నుండి 6 సంవత్సరాల పిల్లల నమోదును పెంచుట కొరకు మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ కూడా అంగన్వాడీ కేంద్రానికి వచ్చేలా తల్లులకు అవగాహన కల్పిస్తూ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాల పూర్వ ప్రాథమిక విద్య ఆటపాటల ద్వారా నేర్పించబడునని క్షుణ్ణంగా వివరించి అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దీనిలో భాగంగా చేజర్ల మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో బుధవారం అంగన్వాడి పిలుస్తుందిలో తల్లిదండ్రులను తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 25 మంది బాధితులకు రూ.15,11,109 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**జగ్గయ్యపేట జూన్ 3 (వార్తప్రభ)**మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది అనారోగ్య సమస్యల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య చికిత్సలు, శస్త్రచికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధితుల తరఫున సిఫార్సు లేఖలు అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దరఖాస్తులు చేయించారు. ఫలితంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన మొత్తం రూ.15,11,109 విలువైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే తన నివాసంలో బాధితులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు వైద్య ఖర్చుల భారం వల్ల ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వెట్ అండ్ డ్రై వేస్ట్ ప్లాంట్ సందర్శన



**ఇబ్రహీంపట్నం, జూన్ 3 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణంలోని వెట్ అండ్ డ్రై వేస్ట్ ప్లాంట్ మరియు ఎఫ్ఎస్టీపీని డైరెక్టర్ ఆఫ్ యూనియన్ మినిస్ట్రీ మరియు అర్బన్ ఎఫైర్ సురభి మాలిక్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టీమ్ బుధవారం సందర్శించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే పద్ధతులు, వాటి ముఖ్య విషయాలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసులు, పబ్లిక్ హెల్త్ ప్రవీణ్, డీఈఈ కృష్ణ బాబు, ఇన్ చార్జి ఏఈ సుభాని, మున్సిపల్ ఏఈ మౌష్మి గనియా తదితరులు పాల్గొన్నారు.

## గ్రేడ్-1 గ్రంథాలయం లో సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా మోటివేషన్ క్లాస్



**జగ్గయ్యపేట జూన్ 3 (వార్తప్రభ)** బుధవారం ఉదయం 11 గంటలకు పట్టణ గ్రేడ్-1 గ్రంథాలయం లో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే యువతకు సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ - 2026 కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వారి కోసం మోటివేషన్ క్లాస్ నిర్వహించారు.దీనికి తిరుమలగిరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తూమువారి ప్రసాద్ బాబు విచ్చేసి ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువతకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఉద్యోగం ఎలా సాధించాలి, సానుకూల దృక్పథం, సమయ పాలన, సిలబస్, మెంటార్‌షిప్, మరియు మాక్ టెస్ట్‌లు ఎలా రాయాలి, ఏ పుస్తకాలు చదవాలి, బ్లూ ప్రింట్, తోటివారితో కలిసి చదవడం ఎలా చేయాలి, నిలకడ ,పరీక్షల భయం, మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి చదువుకోవడానికి వచ్చిన విద్యార్థులు, ఇన్‌ఛార్జ్ గ్రంథాలయాధికారి షేక్ మస్తాన్, ఎ. రమేష్ మరియు పాఠకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీ వారికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం



**జగ్గయ్యపేట జూన్ 3 (వార్తప్రభ)** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో వంట ఏజెన్సీ వారికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ (టాటా ట్రస్ట్) వారి సౌజన్యంతో శిక్షణ కార్యక్రమాన్ని చేయడమైనది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ ఎల్ చిట్టిబాబు పాల్గొని ఈ విద్యా సంవత్సరం నుండి ప్రతిరోజు కూడా ప్రభుత్వం విచ్చేటువంటి మెనూ ప్రకారంగా మధ్యాహ్న భోజన పథకమును అమలు చేయాలని. ఈ నెల 12వ తారీకు నుండి పాఠశాలలు పున ప్రారంభం అవుతున్నాయి కాబట్టి ముందుగానే వంట పాత్రలో శుభ్రంగా చేసుకోవాలని, గదులు శుభ్రపరచుకోవాలని ,వంట చేసేటప్పుడు సుచి శుభ్రత పాటించాలని, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వడ్డించాలని తెలియజేసినారు .ఈ కార్యక్రమంలో విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శిరీష పాల్గొని తగిన సూచనలు సలహాలు ఇచ్చినారు. తదనంతరం వివిధ పాఠశాలల ఏజెన్సీ వారు శాంపిల్ గా వంట చేసుకుని వచ్చారు వాటిని లో మొదటి నుండి ఐదు బహుమతులను ఇవ్వటమైనది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణంలోని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, సిఆర్పిలు మరియు వంట ఏజెన్సీ వాళ్ళు పాల్గొన్నారు.

## వైభవంగా అగ్నిగుండ మహోత్సవం



**సంగం జూన్ 03 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలం పెరమన గ్రామంలో అగ్నిగుండ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండరి భజనకు ధ్వజం ఏర్పాటు చేసి, పండరి భజన గురువుల ఆధ్వర్యంలో భక్తి గీతాలు ఆలపిస్తూ గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో పండరి భజనలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అగ్నిగుండ కార్యక్రమంలో భక్తులు ఎంతో భక్తి భావంతో రంగా రంగా పాండురంగ అంటూ గుండం తొక్కి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామోత్సవం వైభవంగా సాగింది.భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సర్‌కు సహకరించండి..

**- రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**
**- ఆరోగ్యకర ఓటర్ల జాబితా రూపకల్పన ప్రతిఒక్కరి బాధ్యత**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ, జూన్ 3: (వార్తాప్రభ ప్రతినిధి)**భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తున్నామని.. ఈ ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ విజ్ఞప్తి చేశారు.బుధవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన సర్‌పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఓటర్ల జాబితా సమగ్ర సవరణకు సంబంధించి జిల్లాస్థాయిలో కార్యాచరణను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్‌వైజర్లకు శిక్షణతో పాటు సన్నద్ధత కార్యకలాపాలు ఈ నెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను పోలింగ్ బూత్ స్థాయి బీఎల్‌వోలకు అందజేసి ఈ నెల 15వ తేదీ నుంచి జులై 14వ తేదీ వరకు సమాచారాన్ని సేకరించనున్నట్లు తెలిపారు. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అబ్జెక్షన్ల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు బూత్ లెవెల్ ఏజెంట్ల (బీఎల్‌ఏ)ను నియమించుకోవాల్సిందిగా కోరారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతకు ఆరోగ్యకర ఓటర్ల జాబితా కీలకమని, దోష రహిత ఓటర్ల జాబితా లక్ష్యంగా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు జరుగుతున్న కృషికి రాజకీయ పక్షాలు సహకరించాలని కోరారు.

# కన్నవారి కలలే...పిల్లల భవిష్యత్తు!!

**● తల్లిదండ్రుల కళ్లల్లో చూసే ఆనందమే జీవితానికి సార్థకత ● కన్నవారి కష్టాన్ని గుర్తించి, వారి కలలను నిజం చేయడమే పిల్లల బాధ్యత ● మంథని కీర్తిని చాటిన బంగారు కుసుమాలకు అభినందనలు ● మాజీ జడ్పీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**పెద్దపల్లి/మంథని: జూన్ 3 (వార్తాప్రభ ప్రతినిధి)** రెక్కలు ముక్కలు చేసుకుంటూ, కడుపు కట్టుకుని, తమ పిల్లల భవిష్యత్తే సర్వస్వంగా భావించి రాత్రింబవళ్లు శ్రమించే ప్రతి తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూడటమే నిజమైన దైవదర్శనమని, ఆ కన్నవారి కలలను సాకారం చేయాల్సిన బాధ్యత నేటి యువతపై ఎంతైనా ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ భావోద్వేగంతో పిలుపునిచ్చారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చి, ఎన్నో కష్టనష్టాలకోర్చి చదువుకుని ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్, ఐఐటీ ఎంట్రన్స్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు, దేశంలోనే అత్యున్నతమైన రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం (గోల్డ్ మెడల్) కైవసం చేసుకుని మంథని గడ్డ గర్వపడేలా చేసిన ఆణిముత్యాల్లాంటి విద్యార్థులను బుధవారం మంథని పట్టణంలోని 'రాజగృహం' వేదికగా అత్యంత వైభవంగా సన్మానించారు. తమ పిల్లలు సాధించిన ఈ అసాధారణ విజయాలను చూసి ఆ తల్లిదండ్రుల కళ్లలో ఆనంద బాష్పాలు రాలగా, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పుట్ట శైలజ దంపతులు ఆ విద్యార్థులను, వారిని కన్న తల్లిదండ్రులను స్వయంగా శాలువాలతో ఘనంగా సత్కరించి, నోరు తీపి చేస్తూ ఆశీస్సులు అందజేసిన తీరు అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరి హృదయాలను కదిలించింది. ఒక సాధారణ గ్రామీణ ప్రాంతం నుండి దేశ స్థాయి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన ఈ బిడ్డల వెనుక ఉన్న తల్లిదండ్రుల నిరంతర త్యాగాలను కొనియాడుతూ, సమాజంలో ఎంత ఎదిగినా మిమ్మల్ని ఇంతటివారిని చేసిన కన్నవారిని, పుట్టిన గడ్డను మరువకూడదని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఎంతో ఆత్మీయంగా, భావోద్వేగాల కలయికగా సాగిన ఈ అభినందన సభలో ప్రతిభావంతులైన విద్యార్థులు, వారి గుండెల్లో ఆనందాన్ని నింపుకున్న తల్లిదండ్రులు, స్థానిక బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు ఆ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షిస్తూ హృదయపూర్వక చప్పట్లతో అభినందనలు తెలియజేశారు.

# జీడిమెట్ల సర్కిల్ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**: బిజెపి జిల్లా కార్యదర్శి భరత్ సింహా రెడ్డి**
**జలమండలి డి.జి.ఎం. ప్రసాద్ బాబుకు వినతిపత్రం సమర్పణ**



**జీడిమెట్ల, జూన్ 3, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని పలు విభాగాలలో (డివిజన్లు) ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీరు, మురుగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని భారతీయ జనతా పార్టీ (బిజెపి) మేడ్చల్ పట్టణ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. నియోజకవర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్, పేట్ బషీరాబాద్ మరియు పద్మానగర్ (జీడిమెట్ల) విభాగాల పరిధిలో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఆయన జలమండలి (వాటర్ వర్క్స్) ఉప ప్రధాన నిర్వాహణాధికారి (డి.జి.ఎం.) ప్రసాద్ బాబును కలిసి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా భరత్ సింహా రెడ్డి మాట్లాడుతూ.. జీడిమెట్ల సర్కిల్ పరిధిలోని కాలనీలలో ప్రజలకు సరిపడా పరిమాణంలో మరియు నిర్దేశిత సమయానికి చల్లటి తాగునీటిని సరఫరా చేయాలని కోరారు. అలాగే చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భూగర్భ మురుగునీటి పారుదల (యూజీడీ) పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మురుగునీటి కాలువలు (డ్రైనేజీ లైన్లు) పొంగిపొర్లకుండా వాటిని క్రమం తప్పకుండా శుభ్రపరచాలని, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సర్కిల్ పరిధిలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాము నిరంతరం కృషి చేస్తామని, అధికారులు కూడా తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల విభాగం అధ్యక్షుడు జోగిని రాజు, వీరారెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, నల్లనాగుల కృష్ణ, పెద్దింటి సాయిలు, ప్రభాకర్ రెడ్డి, సాయిబాబా, గంగాధర్, ప్రవీణ్ గౌడ్, పాపయ్య దొర, రామన్, బాలరాజ్, మహేష్, శ్రవణ్ బోస్, శ్రవణ్, అంజయ్య, జ్ఞానేశ్వర్, కృపాల్ యాదవ్, ప్రభు, రమేష్, నిఖిల్, రాజు, కైలాసం, నరేందర్ రెడ్డి, రాజేష్, శివ, వెంకట రాజు, నోముల శ్రీనివాస్, సతీష్, రన్వీత్ గుప్తా తదితర పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో మిన్నంటిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

- **తెలంగాణ తల్లి, గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు ఘన నివాళులు**
- **గులాబి జెండాను ఆవిష్కరించిన బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, రుద్ర అశోక్**





**జగద్గిరిగుట్ట, జూన్ 3, (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ వద్ద తెలంగాణ సంబరాలు ఎంతో వైభవంగా జరిగాయి. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కొలుకుల జైహింద్, పార్టీ విభాగం (డివిజన్) పూర్వ అధ్యక్షుడు రుద్ర అశోక్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

**మహనీయులకు నివాళి - జెండా ఆవిష్కరణ** ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి అక్కడి సముదాయంలో ఉన్న తెలంగాణ తల్లి, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం స్వరాష్ట్ర సిద్ధాంతాన్ని చాటుతూ బిఆర్ఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జై తెలంగాణ అంటూ చేసిన నినాదాలు మిన్నంటాయి. కార్యకర్తలంతా కలిసి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ మౌనం పాటించారు.

**యువత ముందుకు రావాలి** అనంతరం కొలుకుల జైహింద్, రుద్ర అశోక్ మాట్లాడుతూ.. ఉద్యమ నాయకుడు, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు సాగించిన సుదీర్ఘ పోరాటం, ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్వప్నం సాకారమైందని కొనియాడారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన స్వరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, అభివృద్ధి పథంలో నడిపించేందుకు నేటి యువతరం పెద్ద ఎత్తున ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో స్థానిక బిఆర్ఎస్ ప్రముఖులు, మాజీ విభాగం అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, మల్లారెడ్డి, పూర్వపు ఆలయ కమిటీ చైర్మన్, వేణు యాదవ్, పాపిరెడ్డి, విట్టల్ ముదిరాజ్, నరసింహారెడ్డి, తోక యాదగిరి, సాయిలు యాదవ్, మెట్ల శీను, బండ మహేందర్, త్రివేణి, మధు, బసవేశ్వర్, ఎర్ర సైదులు, వెంకటేష్, ప్రకాష్, మల్లాచారి, బ్రహ్మచారి, ముంతాజ్, శ్రీనివాస్, రాఘవేందర్ తదితర నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు.

# లాలుపురంలో ఘనంగా - ఖేత్ బచావో అభియాన్




**గుంటూరు, జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేల ఒక సజీవ పర్యావరణ వ్యవస్థ అని గుంటూరు జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ జి. వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం గుంటూరు గ్రామీణ మండలం లోని లాలుపురంలో గుంటూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు ఎన్ మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భూమి రైతుకు అత్యంత విలువైన ఆస్తి అని రైతు ఉత్పాదకత నేరుగా నేల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందన్నారు.రైతులు తమ భూములను తామే సంరక్షించుకొని భూసారాన్ని పెంపొందించుకోవాలని సూచించారు,. రసాయన ఎరువులను విచక్షణారహితంగా వినియోగించడం వల్ల భూములు సారవంతత కోల్పోయి నిస్సారంగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సహాయ సంచాలకులు ఎన్ మోహన్ రావు మాట్లాడుతూ భూముల సారాన్ని పునరుద్ధరించేందుకు పశువుల ఎరువు, పచ్చిరొట్ట పంటలు, జీవ ఎరువుల వినియోగాన్ని పెంచాలని సూచించారు. అలాగే రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డీఏపీ, అజటోబాక్టర్, అజోస్పైరిల్లం, పీఎస్‌బీ, కేఆర్‌బీ వంటి బయో ఫెర్టిలైజర్లను వినియోగించాలని రైతులకు సూచించారు,ఏపీఏఐఎంఎస్ 2.0 ద్వారా పంటల వారీగా, విస్తీర్ణం ఆధారంగా విడతల వారీగా ఎరువుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. సీసీఆర్సీ కార్డులు కలిగిన కౌలు రైతులకు కూడా ఎరువులు అందజేస్తామని, రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. రైతులందరూ ఫార్మర్ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు..ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ టి. శ్రీనివాసరావు మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం చేపట్టాలని తెలిపారు. ప్రధాన పోషకాలతో పాటు కాల్షియం, మెగ్నీషియం, సల్ఫర్, జింక్, బోరాన్, ఐరన్ వంటి సూక్ష్మ పోషకాలను కూడా పంటలకు అందించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని వివరించారు.మండల వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో మండల వ్యవసాయ అధికారి బుల్లా కిషోర్ మాట్లాడుతూ పీఎం-కిసాన్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న ప్రతి రైతు జూన్ నెలాఖరులోగా తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే సొంత భూములు కలిగిన రైతులందరూ వ్యవసాయ శాఖ ద్వారా ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేసుకొని 11 అంకెల ఫార్మర్ ఐడీని పొందాలని కోరారు.కౌలు సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా కౌలు రైతు గుర్తింపు కార్డు (సి సి ఆర్ సి) పొందాలని, అందుకు అవసరమైన పత్రాలతో తమ గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలని తెలిపారు. అర్హులైన ప్రతి కౌలు రైతుకూ సీసీఆర్సీ కార్డులు జారీ చేయడం జరుగుతుందని వివరించారు.అలాగే పీఎండీఎస్ కిట్లు మరియు పచ్చిరొట్టె విత్తనాలను రైతులు విస్తృతంగా వినియోగించాలని కోరారు. సబ్సిడీపై అందజేస్తున్న ఈ పథకాల వివరాలను రైతులకు తెలియజేశారు.గుంటూరు రూరల్ మండలం మాజీ ఎంపీపీ తోట లక్ష్మీకుమారి మాట్లాడుతూ. అధికారులు సూచించిన వ్యవసాయ పద్ధతులను రైతులు పాటించి నేలను పరిరక్షించుకోవడం ద్వారా ప్రజారోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.అనంతరం రైతులకు పచ్చిరొట్టె విత్తనాలు మరియు పీఎండీఎస్ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వీహెచ్‌ఏ అర్చన, ప్రజాప్రతినిధులు, ఆదర్శ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వర్షపు నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారంపై దృష్టి సారించండి

**- ఇంజనీరింగ్ అధికారులకు పోలీస్, మున్సిపల్ కమిషనర్ల ఆదేశం**



**శేరిలింగంపల్లి,జూన్ 3 (వార్తాప్రభ):** వర్షాకాలంలో రోడ్లపై నీటి నిల్వలు, ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలపై అధికారులు దృష్టి సారించారు.ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, సీఎంసీ కమిషనర్ సృజన సంయుక్తంగా పలు సమస్యాత్మక ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.సైబరాబాద్ పరిధిలో వర్షాల సమయంలో నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలిసి పరిస్థితులను సమీక్షించారు.ముఖ్యంగా ఐటీ కారిడార్ పరిధిలోని మల్కం చెరువు--బయోడైవర్సిటీ జంక్షన్ సమీపంలోని కేర్ హాస్పిటల్ ప్రాంతంలో భారీ వర్షాల సమయంలో రోడ్లపై వరద నీరు చేరుతున్న ప్రాంతాలను పరిశీలించారు.అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రోడ్, కొండాపూర్‌లోని హర్ష టయోటా షోరూం జంక్షన్ తదితర ప్రాంతాలను సందర్శించి నీటి నిల్వలకు కారణమవుతున్న అంశాలను అధ్యయనం చేశారు.సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,వర్షాకాలంలో రోడ్లపై నీరు నిల్వ ఉండటం వల్ల ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ట్రాఫిక్ అంతరాయాలను తగ్గించేందుకు మునిసిపల్, పోలీసు, ఇంజినీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టడం ద్వారా ప్రజలకు ఇబ్బందులు తగ్గించడమే లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, కూకట్‌పల్లి డీసీపీ రితీరాజ్, ఏడీసీపీ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. ఒకరు మృతి



**సంగం జూన్ 03 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండల పరిధిలోని గాంధీజన సంఘం సమీప జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి.కడప నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న ఆటో అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడడంతో ఈ ఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వేగంగా వస్తున్న ఆటో గాంధీజన సంఘం సమీపానికి చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో ఆటో రోడ్డు పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో గూడూరు మండలం అయ్యవారిపాలెంకు చెందిన కె. రాము తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తికి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న వెంటనే సంగం సీఐ శ్రీనివాస రెడ్డి ఎస్సై భోజ్యా నాయక్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

**శిల్పానగర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో**

## పాల్గొన్న నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి.



**కీసర, నాగారం, జూన్ 3:(వార్తా ప్రభ)**నాగారం డివిజన్ పరిధిలోని శిల్పానగర్‌లో బుధవారం నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం మాజీ వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకటరెడ్డి, హరిబాబు, శ్రీమతి సుమిత్ర సురేష్, మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు పంగా ముత్యాలు, కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.అలాగే యువ నాయకులు కౌకుంట్ల జీవన్ రెడ్డి, వంగేటి పర్వత్ రెడ్డి,కౌకుట్ల శ్రీనివాస్ రెడ్డి,కందాడి శ్రీనివాస్ రెడ్డి,చిట్యాల శ్రీనివాస్ రెడ్డి, భద్రు నాయక్, పంగా సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్నీ యాదవ్, దాసోం నర్సింహారావు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు నాయకులు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మద్యం సేవించి వాహనం నడిపినందుకు 7 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

**కదిరి జూన్ 3 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తనకల్లు మండలానికి చెందిన వెంకటరమణప్ప మద్యం సేవించి వాహనం నడిపినందుకు కోర్టు అతనికి 7 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించింది. పోలీసులు మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తనతో పాటు అమాయకులు కూడా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటన తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కోర్టు శిక్ష విధించిందని తెలిపారు.

# గుడివాడ వాకర్స్ ఆధ్వర్యాన చలివేంద్రం



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** బుధవారం జూన్ మూడో తారీఖున ది గుడివాడ వాకర్స్ అసోసియేషన్ వారి నిర్వహించిన ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ పంపిణీ కార్యక్రమం మరియు ఉచిత మజ్జిగ కార్యక్రమానికి మన వాకర్ పొట్లూరి శ్రీధర్ (హైదరాబాద్) వాస్తవ్యులు సహకరించినారు. ఈ కార్యక్రమమునకు ఎలెక్ట్ గవర్నర్ ఎం.సి. హెచ్. నారాయణ రెడ్డి ప్రెసిడెంట్ గంటా చంద్రశేఖర్ పూర్వ అధ్యక్షులు డి.వి. సత్యనారాయణ చలువాది మోహన్ రావు తాత భాస్కర్ లు వచ్చి ఈ కార్యక్రమం జయప్రదం చేసినారు.

# పర్యావరణ పరిరక్షణపై "కళాజాతా" ప్రదర్శనలు




**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** బుధవారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో విజయవాడ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఆఫీస్ వారి పర్యవేక్షణలో జూన్ 5న పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అనేక గ్రామాలలో జరుగుతున్నటువంటి ప్రచార కార్యక్రమాలలో భాగంగా ప్రజలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్థాలు మరియు ప్లాస్టిక్ కవర్ల వాడకం వలన కలిగే అనర్థాలు మరియు ఓజోన్ పొర విశిష్టత గురించి మన జీవన విధానాన్ని మెరుగుపరుచుకునే విధంగా అవలంబించవలసినటువంటి పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం పరిసరాల పరిశుభ్రత పారిశుద్ధ్య పరిరక్షణకు తీసుకోవలసిన అనేక జాగ్రత్తలపై అమరావతి కల్చరల్ టీమ్స్ గుడివాడ బిల్లపాడు కళాకారుల బృందం చేత కళాజాతా ప్రదర్శన చేయడము జరిగినది ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు ఎడవల్లి వీరయ్య ఎడవల్లి నాగేంద్ర రవితేజ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలి..ఎంపీపీ

● అధికారులు సమన్వయంతో పనిచేయాలి



**కోడూరు,జూన్ 3 (వార్తాప్రభ) :** వేసవి దృష్ట్యా మండలంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి కొరత రాకూడదని,అందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోడూరు ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి తెలిపారు. బుధవారం కోడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండవీటి వెంకట కుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలు గ్రామాల ఎంపీటీసీలు తమ పరిధిలోని చేతి పంపు బోర్లు వట్టిపోతున్నాయని, పాత పైపులైన్లు లీకేజీ అవుతున్నాయని, మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలపై చర్చించారు. జడ్పీటీసీ, యాదవ రెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీడీఓ, సుధా ప్రవీణ్ వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు,పాల్గొన్నారు.

# వేల్పుల దాసు మాస్టారు కీ వై సి పి నేత రాజశేఖర్ ఘన నివాళి



**పెనుగంచిప్రోలు, జూన్ 3 (వార్తాప్రభ) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ నెడ్ కాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల రవికుమార్ స్వగృహంలో వారి తండ్రి, విశ్రాంత ఉపాధ్యాయులు వేల్పుల దాసు కి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం అధ్యక్షులు, మాజీ లిడ్ క్యాప్ చైర్మన్ కాకుమాను రాజశేఖర్ ఘన నివాళి అర్పించారు. తన తండ్రి మరణంతో విషాదంలో ఉన్న వేల్పుల రవికుమార్ ను ఓదార్చి ధైర్యంగా ఉండమని, వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు, అండదండలు ఉంటాయని రాజశేఖర్ తెలిపారు. దాసు మరణం పట్ల ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తపరిచారు. వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు.



గుడివాడ శాఖా గ్రంధాలయం రాజేంద్రనగర్ నందు సమ్మర్ క్యాంపు లో భాగంగా గర్ల్స్ హై స్కూల్ రిటైర్డ్ హెచ్.ఎం డి. శ్యామ్ విద్యార్థులకు టెన్ గ్రామ్ చేయించడం నేర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వాహకురాలు పి. శాంతి విద్యార్థినీ, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

–గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :

# ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

● ప్రజావేదికలో ప్రజా సమస్యల అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే రాము



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే కట్టుబడి ఉందనీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునరుద్ఘాటించారు. స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రజాసంఘాల నాయకులు ఎమ్మెల్యే రామును కలిసి వివిధ సమస్యలపై అర్జీలు అందించారు. గుడివాడలో పోరాటయోధుడు ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘ నాయకులు ఎమ్మెల్యే రాముకు వినతిపత్రం అందించారు. గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామంలో రోడ్డు సమస్యలను పరిష్కరించాలంటూ స్థానిక నివాసితులు ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రం సమర్పించారు. పెన్షన్లు, ఇంటి స్థలాల సమస్యలపై పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ అర్జీలను ఎమ్మెల్యే రాముకు అందించారు. సమస్యలపై వచ్చిన వారితో ఎమ్మెల్యే రాము సావధానంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి అర్జీని స్వయంగా పరిశీలిస్తానన్నారు. అధికారులతో మాట్లాడి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాలసీ సమస్యలు కొంత ఆలస్యమైనా తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే కట్టుబడి ఉందనీ పునరుద్ఘాటించారు. వడ్డెర సంఘం కోరిన ఓబన్న విగ్రహ ఏర్పాటు, కౌతవరం రోడ్డు సమస్య వంటి అంశాలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం అని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు జూన్ 4 నుంచి 12 వరకు వైఎస్ఆర్సిపి నిరసన కార్యక్రమాలు



**గుడివాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల అనే నినాదంతో జూన్ 4వ తేదీ నుంచి12వ తేదీ వరకు ఈ నిరసనలు చేపట్టనున్నట్లు గుడివాడలోని వైయస్సార్ సిపి కార్యాలయంలో నిరసన కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్‌ను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని, ప్రజలను ఘోరంగా వంచించిందని నేతలు మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు వైఖరిని, ప్రభుత్వం చేసిన మోసాలను జూన్ 4 నుంచి 12 వరకు నిరసన కార్యక్రమాల ద్వారా ప్రజలకు వివరిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గొర్ల శీను సీనియర్ నాయకులు పాలేటి చంటి, మట్ట జాన్ విక్టర్, కందుల నాగరాజు, చుండూరి శేఖర్, ఎస్ కే బాజీ, చింతల భాస్కర్ రావు, కెవిఎన్వ ప్రసాద్, ఖాదర్ బేగ్ జీఎస్టీ భాష తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే సహించేది లేదు

–జనసేన పార్టీ కృష్ణాజిల్లా కార్యదర్శి కొండవీటి సునీత



**కోడూరు, జూన్ 3 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే సహించేది లేదని, జనసేన పార్టీ ఆవిర్భావమే తెలంగాణలో జరిగిందని, అటువంటి తెలంగాణలో జనసేన సభ నిర్వహించడాన్ని పార్కింగ్ సమస్య పేరుతో అడ్డుకోవడం చాలా బాధాకరమని కృష్ణాజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కొండవీటి సునీత అన్నారు. మంగళవారం నాడు కోడూరులో ఆమె మాట్లాడుతూ తెలంగాణ అంటే పవన్ కళ్యాణ్ కి ఎప్పుడు కూడా ఎంతో అభిమానం అని, తెలంగాణ నాయకులను గత 12 సంవత్సరాల నుంచి నేటి వరకు ఎవరిని కూడా పవన్ కళ్యాణ్ గారు విమర్శించలేదని, ప్రతి ఒక్కరితో ఎంతో ఆప్యాయంగా పవన్ కళ్యాణ్ ఉంటారని, అటువంటి పవన్ కళ్యాణ్ ని ను విమర్శించడానికి మనసు ఎట్లా వచ్చిందని తెలిపారు.పవన్ కళ్యాణ్ ని ను విమర్శిస్తే ఎట్టి పరిస్థితిలోనూ సహించేది లేదని తెలిపారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై తెలంగాణకు చెందిన కొంతమంది నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని కొండవీటి సునీత డిమాండ్ చేశారు. అరచేతిని అడ్డుని పెట్టుకుని సూర్యోదయాన్ని ఆపాలని ప్రయత్నించడం ఎంత అవివేకము ,తెలంగాణలో జనసేన సభ నిర్వహణ అడ్డుకొని జనసేన సభ ను అడ్డుకోవాలని చూడడం ఎవరివల్ల కాదని,జనసేన ప్రభంజనాన్ని ఎవరు కూడా అడ్డుకోలేరని తెలిపారు. గచ్చిబౌలిలో సంధ్య కన్వెన్షన్ లో నిత్యం ఎన్నో సాంస్కృతిక రాజకీయ, కార్పొరేట్ సమావేశాలు జరుగుతూ ఉంటాయని,అప్పుడు లేని పార్కింగ్ సమస్య జనసేన పార్టీ కార్యక్రమానికి అడ్డంకి అని నిరాకరించడం చాలా బాధాకరమని ఆమె అన్నారు.ప్రాంతీయ భావుద్వేగాలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా,సభను నిర్వహించుకోవాలనుకున్న జనసేన పై మాత్రమే ఆంక్షలు విధించడం సరైన పద్ధతి కాదని ఆమె అభిప్రాయపడ్డారు. కొండగట్టు ఆలయ అభివృద్ధి కోసం జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు విరాళం అందించినప్పుడు ప్రాంతీయత గుర్తుకు రాలేదా అని సునీత ప్రశ్నించారు.తెలంగాణ ఆవిర్భావ వేడుకలు సందర్భంగా సభ నిర్వహిస్తున్నప్పుడు మాత్రమే ప్రాంతీయ భావిద్వేగాల అంశాన్ని తీసుకురావడం చాలా విచారకరమని అన్నారు. రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని, రెండు రాష్ట్రల ప్రజలు అంతా కూడా ఆనందోత్సాలతో ఉండాలని కోరుకునే నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఆమె అన్నారు.

# కాశినాయన గుడిని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసుకుందాం

–కొమరోలు మండల టిడిపి లీడర్ ముత్తుముల యల్లారెడ్డి



**గిద్దలూరు ,జూన్ 3 (వార్తాప్రభ) :** గిద్దలూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు ప్రతి సోమవారం దాతల సహాయముతో భోజనం ఏర్పాటు చేయడం అందరికి తెలిసిన విషయమేనని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ బిఎస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు తెలిపారు ఈ సోమవారం కాశినాయన విగ్రహానికి అభిషేకం చేసి నూతన వస్త్రాలు పూలమాలలతో అలంకరించి పూజ కార్యక్రమం చేశారు. అనంతరం పాల్గొన్న భక్తులకు పేదలకు నిరుపేదలకు అవ్వ తాతలకు కొడుకు కోడళ్ళ ఆసరా లేనివారికి బాటసారులకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. కొమరోలు మండల టిడిపి లీడర్ ముత్తుముల యల్లారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాశినాయన గుడిని అందరం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవడం చాలా చాలా అవసరం ఉందన్నారు. ఇంతటి గొప్ప మహనీయులు ఉన్న ఈ స్థలాన్ని గిద్దలూరు తాలూకాలో ఉండే సామాజికంగా ఆధ్యాత్మికంగా ముందుండే ప్రతి ఒక్కరి ఆర్థిక సహాయ సహకారములతో అతిపెద్ద ఆధ్యాత్మిక కేంద్రంగా ఏర్పాటు చేసి రాబోవు తరాలకు గిద్దలూరును కేంద్ర బిందువుగా ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా మనందరి మీద ఉందన్నారు.పరమ పూజ్య శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ శిష్యులు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అరకటవేముల అనంతపురం జిల్లా వాసి పరిమి భరత్ వారి తల్లి పరిమి ప్రమీల జ్ఞాపకార్థం 6500 భోజనానికి ఆర్థిక సాయం అందించారు వారికి శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ సేవాశ్రమం తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో విశ్రాంత సూపరింటెంట్ పాలుగుళ్ళ కాశిరెడ్డి విశ్రాంత లెక్చరర్ వడ్డీ వీరారెడ్డి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు విశ్రాంత ఆర్మీ లింగారెడ్డి హోమియోపతి డాక్టర్ జె పి చెరువు గోపాల్ రెడ్డి టీ కొట్టు నారాయణమ్మ ఏరువ రమణారెడ్డి రంగారెడ్డి పల్లె బాలరాజు కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

# దేవాలయం ఉన్నంతకాలం ధర్మం ఉంటుంది

● ధర్మం ఉన్నంతకాలం అర్చకుని అవసరం ఉంటుంది.



**హనుమాన్ జంక్షన్,జూన్ 3 (వార్తాప్రభ) :** ఒక దశాబ్దం క్రితం వరకు అనేక గ్రామాల్లో అర్చక వృత్తిని కొనసాగించడానికి యువత పెద్దగా ఆసక్తి చూపేది కాదు. కానీ ఇప్పుడు పరిస్థితులు కొంత మారుతున్నాయి. దీనికి ఒక్క కారణం కాదు, అనేక కారణాలు ఉన్నాయి.

**మనుగడ అవసరం కూడా ఒక కారణమే..** గతంలో ఇతర ఉద్యోగాలు, వ్యాపారాలు ఎక్కువ ఆదాయం ఇస్తాయని భావించి చాలామంది అర్చక కుటుంబాల యువకులు వేరే రంగాలకు వెళ్లారు. కానీ అన్ని రంగాల్లో స్థిరత్వం ఉండదని, తమకు సంప్రదాయంగా వచ్చిన అర్చక వృత్తి కూడా గౌరవప్రదమైన జీవనోపాధి అని ఇప్పుడు గుర్తిస్తున్నారు.

**ఆధ్యాత్మిక చైతన్యం పెరగడం..** గత కొన్నేళ్లుగా భక్తి కార్యక్రమాలు, యజ్ఞాలు, హోమాలు, ఆలయ ఉత్సవాలు, సత్సంగాలు పెరిగాయి. ప్రజల్లో ఆధ్యాత్మికతపై ఆసక్తి పెరగడంతో అర్చకుల అవసరం కూడా పెరిగింది.

**దేవాలయాల అభివృద్ధి..** అనేక గ్రామాల్లో పునర్నిర్మాణాలు, కొత్త ఆలయాల నిర్మాణం, నిత్యపూజల ఏర్పాటు జరుగుతున్నాయి. దీనివల్ల అర్చకులకు అవకాశాలు పెరిగాయి.

**సామాజిక గౌరవం..** ఒకప్పుడు అర్చక వృత్తిని కేవలం సేవగా మాత్రమే చూసేవారు. ఇప్పుడు ధర్మ పరిరక్షకులుగా, సంస్కృతి సంరక్షకులుగా అర్చకులను గౌరవించే వాతావరణం పెరుగుతోంది.

**శాస్త్రాధ్యయనానికి అవకాశాలు..** వేదపాఠశాలలు, ఆగమ శిక్షణా కేంద్రాలు పెరగడం వల్ల యువతకు అర్చక విద్యను నేర్చుకోవడం సులభమైంది.

**ఆధ్యాత్మిక దృష్టిలో..** కేవలం "మనుగడ కోసం" మాత్రమే అర్చకత్వం చేస్తే అది ఉద్యోగం అవుతుంది. కానీ "దేవసేవే నా ధర్మం" అనే భావనతో చేస్తే అది యజ్ఞం అవుతుంది. నిజమైన అర్చకుడు తన జీవనోపాధితో పాటు ధర్మ పరిరక్షణ బాధ్యతను కూడా నిర్వర్తిస్తాడు.

**ముగింపుగా..** ప్రస్తుతం అర్చకులు దేవాలయ సేవ వైపు రావడానికి మనుగడ అవసరం, సామాజిక గౌరవం, పెరిగిన ఆధ్యాత్మిక చైతన్యం, దేవాలయాల అభివృద్ధి అన్నీ కలిసి కారణమయ్యాయని చెప్పవచ్చు. కేవలం ఉపాధి కోసం కాదు, ధర్మ సేవ పట్ల కొత్త తరం అర్చకుల్లో ఆసక్తి పెరుగుతున్న సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి.

# జలధార - జలహారతి విజయగాథ

## ఎర్ర చెరువు పునరుద్ధరణతో పెదఅవుటపల్లి గ్రామానికి జలసిరులు





ప్రభుత్వ సంకల్పం, ప్రజల భాగస్వామ్యం కలిస్తే గ్రామాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో చూపిస్తూ ఆదర్శంగా పెదఅవుటపల్లి "ఎర్ర చెరువు" నేడు ఒక విజయగాథగా నిలిచింది. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం పెదఅవుటపల్లి గ్రామ పరిధిలోని "ఎర్ర చెరువు" ఒకప్పుడు గ్రామ ప్రజలకు, రైతులకు జీవనాధారంగా నిలిచేది. భూగర్భ జలాల పెంపు, పశువుల దాహార్తి తీర్చడం, సాగునీటి అవసరాలకు ఈ చెరువు ప్రధాన వనరుగా ఉపయోగపడేది. అయితే కాలక్రమేణా చెరువులో పూడిక పేరుకుపోవడం, పిచ్చిమొక్కలు పెరగడం, సరైన నిర్వహణ లేకపోవడంతో నీటి నిల్వ సామర్థ్యం పూర్తిగా తగ్గిపోయింది. ఫలితంగా వర్షపు నీరు వృథాగా పోవడంతో పాటు భూగర్భ జలమట్టాలు పడిపోయి రైతులు సాగునీటి సమస్యలను ఎదుర్కొన్నారు.ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "జలధార -- జలహారతి" కార్యక్రమం కింద ఎర్ర చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టబడినాయి. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో, గ్రామస్థుల భాగస్వామ్యంతో చెరువును పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య పనులు చేపట్టారు. చెరువులో దశాబ్దాలుగా పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించి నీటి నిల్వ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచారు.పూడికతీత ద్వారా వచ్చిన సారవంతమైన మట్టితో చెరువు కట్టలను బలోపేతం చేశారు. ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో కాలువలను కూడా శుభ్రపరచి వర్షపు నీరు సజావుగా చెరువులోకి చేరేలా చర్యలు చేపట్టారు.అదనపు నీరు సురక్షితంగా బయటకు వెళ్లే విధంగా కాలువలను పునరుద్ధరించారు.ఈ పనుల ఫలితంగా గ్రామ పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెరిగింది. రైతులకు సాగునీటి అందుబాటు మెరుగై వ్యవసాయ కార్యకలాపాలకు ఊతమిచ్చింది. పశువులకు నీటి కొరత తగ్గి గ్రామీణ జీవన విధానంలో స్పష్టమైన మార్పు వచ్చింది. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా స్థానిక కూలీలకు ఉపాధి అవకాశాలు కూడా లభించాయి. పెదఅవుటపల్లి గ్రామంలోని ఎర్ర చెరువు పునరుద్ధరణ "జలధార -- జలహారతి" కార్యక్రమం అసలు లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది. నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం ఈ నాలుగు లక్ష్యాలను సమన్వయం చేస్తూ ఈ కార్యక్రమం విజయవంతమైంది.వ్యవసాయానికి గట్టి భరోసా లభించడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పెంపొందనుంది

# స్వామి వారి సన్నిధిలో నిద్ర చేసేందుకు వచ్చి శాశ్వత నిద్రలోకి భక్తురాలు...



**మోపిదేవి/అవనిగడ్డ,జూన్ 3 (వార్తాప్రభ) :** జూన్ 3(వార్తాప్రభ ప్రతినిధి) స్వామి వారి సన్నిధిలో నిద్ర చేసేందుకు వచ్చిన భక్తురాలు నిద్రలోనే శాశ్వత నిద్రలోకి జారుకున్న విషాద సంఘటన కృష్ణా జిల్లా మోపిదేవిలో చోటు చేసుకుంది.స్థానికంగా చర్చనియాంశమైన ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏలూరు జిల్లా, కైకలూరు మండలం, కైకలూరు గ్రామానికి చెందిన, మానుపాటి శ్రీదేవి (50) కృష్ణా జిల్లా మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో నిద్ర చేసేందుకు మంగళవారం రాత్రి వచ్చి ఆలయ ఆవరణలో నిద్రించింది.బుధవారం తెల్లవారుజామున చూడగా చనిపోయి ఉన్నట్లు తోటి భక్తులు తెలిపారని పోలీసులు వెల్లడించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మోపిదేవి ఎస్ఐ పి. గౌతమ్ కుమార్ తెలిపారు.

# తెలంగాణ తల్లి అవార్డ్ అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణ రెడ్డి



**ఖమ్మం ,జూన్ 3 (వార్తాప్రభ) :** తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా తల్లాడ మండలం తల్లాడ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంను హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మూడు పదుల సంవత్సరాలుగా సేవ చేస్తున్న సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి అవార్డ్ అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణ రెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలంగాణలో 2026 కు అవార్డు అందించి సత్కరించినందుకు హ్యూమన్ రైట్స్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిది వెంకటేశ్వరరావు తిరువూరు రాధమ్మ బొద్దేటి దాస్ టి చిన్న యేసు పి రుక్మిణి దేవి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యువాచార్య అశోక్ పాల్గొన్నారు

# సరైన సన్నద్ధతతో సర్‌కు సిద్ధం!

● ఈ నెల 5 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణకు సన్నద్ధత కార్యకలాపాలు
● అధికారులు, సిబ్బంది శిక్షణపై ప్రత్యేక దృష్టి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, జూన్ 3 (వార్తాప్రభ) :** ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు దోష రహిత ఓటర్ల జాబితా కీలకమని.. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)కు సన్నద్ధత కార్యకలాపాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. బుధవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)-2026పై జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఏపీ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీసీకి కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో వెన్నెల శ్రీను, ఎన్నికల విభాగం అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈసీఐ మార్గదర్శకాలకు అనుగుణంగా జరగాల్సిన సర్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు సీఎస్ దిశానిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మీశ జిల్లా అధికారులతో మాట్లాడుతూ జూన్ 15 నుంచి జులై 14 వరకు బీఎల్‌వోల ద్వారా ఇంటింటి సర్వే జరుగుతుందని.. జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ అనంతరం జులై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని.. ఆ తర్వాత వీటిని పరిష్కరించి ఈ ఏడాది సెప్టెంబర్ 22న తుది జాబితాను ప్రచురించడం జరుగుతుందని వివరించారు. ఈ నేపథ్యంలో అధికారులు ఈసీఐ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ ప్రతి దశలోనూ విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి శిక్షణ, రాజకీయ పార్టీలతో సమావేశాలు, ఎన్యూమరేషన్ ఫారాల (ఈఎఫ్) జనరేషన్, ప్రింటింగ్, ఈఎఫ్‌ల అందజేత, స్వీకరణ ఇలా ప్రతి అంశంపైనా స్పష్టతతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. సమావేశంలో కలెక్టరేట్ సమన్వయ విభాగం అధికారి అనుష్ కుమార్, ఎలక్షన్ డీటీ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# చిన్నారుల సమగ్ర వికాసానికి నవ చేతన

● 0-6 ఏళ్ల చిన్నారులకు ప్రత్యేక స్క్రీనింగ్ ● ఎదుగుదల ఆలస్యాలను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు చర్యలు ● ఏఐ ఆధారిత స్క్రీనింగ్‌తో కార్యకలాపాలు ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** చిన్నారులకు ఆరోగ్యకరమైన మంచి భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో వారి సమగ్ర వికాసానికి నవ చేతన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని.. ఈ కార్యక్రమం విజయవంతానికి సమన్వయ శాఖల అధికారులు సమష్టిగా కృషిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నవచేతన కార్యక్రమంపై మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చిన్నారుల్లో ఎదుగుదల ఆలస్యాలు, వైకల్యతను ప్రారంభ దశలోనే గుర్తించి వారికి తక్షణ సహాయక సేవలు అందించేందుకు ప్రభుత్వం నవచేతన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని.. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత మొబైల్, డిజిటల్ టూల్స్ ద్వారా పిల్లల ఎదుగుదల స్థాయిని అంచనా వేయొచ్చన్నారు. చిన్నారుల శారీరక, మానసిక, భాషా, సామాజిక, స్వయం సహాయక నైపుణ్యాలను పరిశీలించి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. పిల్లల ప్రవర్తన, మాట, కదలికలు, సామాజిక నైపుణ్యాలను పరిశీలించి స్క్రీనింగ్ డేటాను యాప్‌లో నమోదు చేస్తారన్నారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ అవసరమైన పిల్లలను వైద్య, ఇతర నిపుణుల వద్దకు రిఫర్ చేసి అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పిల్లల జీవితంలో మొదటి వెయ్యి రోజులు అత్యంత కీలకమని.. మెదడు అభివృద్ధిలో సుమారు 80 శాతం మూడేళ్లలోపు పూర్తవుతుందని వివరించారు. ఈ దశలో ప్రత్యేక దృష్టిసారించడం ద్వారా చిన్నారులకు భద్రమైన జీవితాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. ఎదుగుదల సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా సరైన చికిత్స, థెరపీ, ప్రత్యేక శిక్షణ అందించవచ్చని.. ఈ కార్యక్రమం విజయవంతానికి మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, వైద్య ఆరోగ్య శాఖ తదితరాలు పరస్పర సహకారంతో పనిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం, డీఎంహెచ్‌వో డా. జె.ఇందుమతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శరత్, ఆర్బీఎస్‌కే పీవో డా. జి.మాధవి నాయుడు, సీడీపీవోలు భానుమతి, జ్యోత్స్న, లక్ష్మీ భార్గవి, సత్యవతి, పుష్పలత, కృష్ణ కుమారి, సూపర్‌వైజర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెనుగంచిప్రోలు లో "మన అంగన్వాడీ పిలుస్తోంది"



**పెనుగంచిప్రోలు, జూన్ 3 (వార్తాప్రభ) :** చిలకల్లు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవాణి ఆదేశాల మేరకు బుధవారం పెనుగంచిప్రోలు గ్రామంలో "అంగన్వాడీ పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎం సువర్చల మాట్లాడుతూ మూడు సంవత్సరాల నిండిన పిల్లల తల్లులతో మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడికి పంపించండి అంగన్వాడీ విద్య ఆటపాటల విద్య అంగన్వాడీకి వస్తే పిల్లలకి పౌష్టికాహారం గుడ్డు, పాలు, ఫోర్టిఫై? డ్ రైస్2.0 మెనూ తో చేసే పౌష్టికహారం తీసుకోవటం వలన పిల్లలో జ్ఞాపక శక్తి పెరుగుతుందనీ,పిల్లలు ఆరోగ్యాంగా వుంటారని తల్లులకు వివరించారు. అంగన్వాడీలో పిల్లలలకు ప్రైవేట్ స్కూలుకి అనుగుణంగా పి పి 1,పి పి 2 వర్క్ బుక్స్ లో వుండే కదలు, రైమ్స్, గణితం ఆటలు పాటలు నేర్పించటం జరుగుతుందని తల్లులకు వివరించారు.ఈ కార్యక్రమం లో ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు,హెల్పర్స్ పాల్గొనటం జరిగినది.

## ఈదుర గాలులకు విరిగి పడ్డ విద్యుత్ స్తంభం



**పెనుగంచిప్రోలు, జూన్ 3 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని శనగపాడు గ్రామం లో ఈదురు గాలులకు విరిగిపడ్డ కరెంటు స్తంభం శనగపాడు గ్రామంలో బలమైన ఎదురుగాలులు రావడంతో. రోడ్డుపై విరిగిపడ్డ కరెంటు స్తంభం ఆ సమయంలో రోడ్డుపై ఎవరూ లేకపోవటంతో పెద్ద ప్రమాదం తప్పిందిని ప్రజలు వూపిరి పీల్చుకున్నారు.

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం ఒకరి మృతి...



**కృత్తివెన్ను,జూన్ 3 (వార్తాప్రభ) :** మచిలీపట్నం- కత్తిపూడి216 జాతీయ రహదారి బంటుమిల్లి సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. కృత్తివెన్ను మండలం పల్లెపాలెం పంచాయతీ పెన్నమ దిబ్బ గ్రామానికి చెందిన తమ్ము కిరణ్ కుమార్ (47) గుర్తు తెలియని వాహనం ఢీకొన్న సంఘటనలో మృతి చెందారు. గుడ్లవల్లేరు నుంచి తన స్వగ్రామానికి వస్తుండంగా ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని బంధువులు తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన కిరణ్ కుమార్ కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. సమాచారం అందుకున్న బంటుమిల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం తరలించారు. ఢీ కొట్టిన గుర్తుతెలియని వాహనం ఆచూచి కోసం బంటుమిల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు...

## హరికోటి సంగీతరావు కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి



**నూజివీడు,జూన్ 3 (వార్తాప్రభ) :** నూజివీడు మండలం బోరవంచ గ్రామానికి తెలుగుదేశం నాయకులు సంగీతరావు తండ్రి ఇటీవల స్వర్గస్తులైన సంగతి తెలుసుకొని, రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారథి తన స్వగ్రామానికి వెళ్లి తమ కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పిన మంత్రివర్యులు. కుటుంబానికి అన్ని విధాలుగా అండ దండగా ఉంటానని, పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రివర్యులు భరోసా ఇచ్చారు.కోటేశ్వరరావు మరణం తీరని లోటని మంత్రివర్యులు తెలిపారు. కుటుంబానికి తెలుగుదేశం అండగా ఉంటుందన్నారు. పార్టీ అన్ని వేళలా ఆదుకుంటుందని మంత్రివర్యులు అన్నారు. కోటేశ్వరరావు పార్టీకి ఎనలేని సేవ చేసారని గుర్తుచేశారు. మంత్రివర్యుల వెంట కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్ లో అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా ముందుకు పరుగులు పెడుతోంది

● ఆంధ్రులు జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టు వచ్చే ఏడాది జరిగే పుష్కరాలు నాటికి ముందే పూర్తిచేస్తాం. ● రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదు. ● రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని వైసిపి పార్టీ అడ్డుకుంటుందని వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరు. ● రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ...



**ఏలూరు/నూజివీడు,జూన్ 3 (వార్తాప్రభ) :** నూజివీడు మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలుపై రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు మంత్రి పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ లో అభివృద్ధి, సంక్షేమం జోడుగుర్రాల్లా ముందుకు పరుగులు పెడుతోందని అన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమానికి నిధులు కొరత లేదని స్పష్టం చేశారు. ఆంధ్రులు జీవనాడి, రాష్ట్ర ప్రజలకు వరం అయిన పోలవరం ప్రాజెక్టు వచ్చే ఏడాది జరిగే పుష్కరాలు నాటికి ముందే పూర్తిచేస్తామని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని వైసిపి పార్టీ అడ్డుకుంటుందని వారిని ప్రజలు ఎప్పటికీ క్షమించరని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి వేగంగా ముందుకు సాగుతోందని, వైసిపి పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు. ప్రపంచదేశాలలోని పారిశ్రామిక వేత్తలు తమ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనుకూలమని భావించి ముందుకు వస్తున్నారని అన్నారు. ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా కల్పిస్తామని తెలిపారు. 20 నుండి 24 లక్షలు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ముందుకు సాగుతున్నామని, ఇప్పటికే 9.50 లక్షల ఉద్యోగాలు యువతకు కల్పించామని అన్నారు. రెండు ఏళ్లలో నూజివీడు నియోజకవర్గంలో రూ 386 కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి రూ 14.50 కోట్లు వైద్యసాయం క్రింద నిరుపేదలకు అందజేశామని తెలిపారు. స్త్రీశక్తి పథకం కింద నియోజకవర్గంలో ఆగస్టు 15వ తేదీ నుండి ఈ రోజు వరకు 39 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఇందుకు రూ 12.52 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. రాష్ట్ర విద్యుత్తు రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టామని రెండు ఏళ్లలో ఒక యూనిట్ 19 పైసలు తగ్గించామని, మూడు ఏళ్లు పూర్తి అయ్యేనాటికి ఒక రూపాయి నుండి రూపాయి ఇరవైఐదు పైసలు వరకు తగ్గించుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన పాలన, అభివృద్ధి, సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాజకీయ అడ్డంకులు వచ్చినా రాష్ట్ర ప్రగతిని ఆపలేరని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన దక్షత -- అభివృద్ధి, సంక్షేమం, సాంకేతికతకు ప్రాధాన్యం ప్రతి ఒక్కరికీ తెలియాలి: మంత్రి కొలుసు పార్థసారథి. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి వారం 3 నుండి 4 శాఖలు అధికారులతో రివ్యూ చేస్తున్నారని, తర్వాత లబ్ధిదారులతో ఫోన్ కాల్స్ ద్వారా మాట్లాడి పథకాలు అందాయా, స్వర్ణగ్రామ సచివాలయం ఉద్యోగులు ఇంటికి వచ్చారా, అధికారులు సాయం అందించారా, ఎవ్వరైనా డబ్బులు అడుగుతున్నారా అని తెలుసుకుంటున్నారని అన్నారు. లోటుపాట్లుపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారని అన్నారు. ఇసుక ప్రతి సామాన్యునికి సులువుగా, చౌకగా అందాలని ముఖ్యమంత్రి ఎన్నో చర్యలు తీసుకున్నారని అన్నారు. ప్రతి వాహనంకు జీపీఎస్ సిస్టం ఉండాలని, ఇతర రాష్ట్రాలకు వెళ్ళే సరిహద్దు చెక్ పోస్టులు వద్ద సీసీ కెమెరాలు, నిఘా బృందాలు ఏర్పాటు చెయ్యాలని ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. పాత్రికేయులు సమావేశంలో ఏపి అగ్రికల్చర్ మిషన్ వైస్- చైర్మన్ మరియు నూజివీడు నియోజకవర్గ పరిశీలకులు మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కాలువల ఆక్రమణలపై కఠిన చర్యలు జరిమానాలు విధించిన కాకినాడ కమిషనర్



**కాకినాడ,జూన్ 3 (వార్తాప్రభ) :** నగరంలోని కాలువలను ఆక్రమించి పారిశుద్ధ్య నిర్వహణకు ఆటంకం కలిగిస్తున్న వారిపై కాకినాడ నగర పాలక సంస్థ అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు.ఈ మేరకు నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ బుధవారం నిర్వహించిన క్షేత్రస్థాయి పర్యటనలో కాలువలపై అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను గుర్తించి జరిమానాలు విధించారు. నగరంలోని 20వ డివిజన్ మహాలక్ష్మి నగర్ శివారు ప్రాంతంలో పర్యటించిన కమిషనర్ పారిశుద్ధ్య నిర్వహణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువపై పశువుల పాక నిర్మించినట్లు గుర్తించి, వెంటనే దానిని తొలగించాలని ఆదేశించారు. సంబంధిత యజమానికి రూ.3,000 జరిమానా విధించారు. అలాగే డివిజన్‌లోని ప్రధాన మేజర్ డ్రైనేజీలో పూడిక తొలగింపు పనులను స్వయంగా పరిశీలించారు. పర్యటన సందర్భంగా స్థానికులు కాలువల శుభ్రత,పార్కు అభివృద్ధి, విద్యుత్ తీగల సమస్యలు తదితర అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ కాలువల శుభ్రత పనులు నిరంతరం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పార్కులో కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఇంజినీరింగ్ విభాగం అధికారులతో చర్చించి అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు. విద్యుత్ తీగల సమస్యను సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. అనంతరం కమిషనర్ అన్నమ్మ ఘాటీ సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీచరణ్, కార్పొరేషన్ ఏఈలు, డీఈలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులకు ఎరువులు.. ఏ డి ఏ రమాదేవి...



**కృత్తివెన్ను,జూన్ 3 (వార్తాప్రభ) :** ఇక నుంచి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే రైతులకు ఎరువులు సరఫరా చేయడం జరుగుతుందని బంటుమిల్లి వ్యవసాయ అధికారిని నూరున్నీసా తెలియచేశారు. బుధవారం ముంజులూరు రైతు సేవా కేంద్రం నందు రైతులకు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ మీద శిక్షణా కార్యక్రమం చేపట్టి రైతులు యాప్ ద్వారా ఎరువులు ఏవిధంగా బుక్ చేసుకోవాలి అనే దాని పై అవగాహన కల్పించడం జరిగినది. ఎరువుల కొనుగోలుకు నూతన విధానం కొత్త యాప్ అందుబాటులోకి వస్తుందని తెలియజేయడం జరిగినది. పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్ర ప్రభుత్వం కాకినాడ, కృష్ణా జిల్లాలను ఎన్నుకోవడం జరిగిందని తెలియచేయడం జరిగింది. ఈ నూతన విధానంలో రైతులు సాగు చేస్తున్న భూమి విస్తీర్ణం మరియు పంటల ఆధారంగా రైతులకు ఎరువుల కేటాయింపు ఉంటుంది. ఈ యాప్ ను రైతులు తమ స్మార్ట్‌ఫోన్లో ఇన్స్టాల్ చేసుకుని రైతులు స్వయంగా తమకు కావాల్సిన ఎరువులను బుక్ చేసుకోవచ్చు. బుక్ చేసుకున్న తర్వాత ఒక క్యూఆర్ కోడ్ మరియు బుకింగ్ ఐడి జనరేట్ అవుతుంది సదరు క్యూఆర్ కోడ్ మరియు ఐడి ఎంపిక చేసుకున్న దుకాణానికి వెళ్లి ఆ దుకాణంలోని ఈపాస్ మిషన్ లో స్కాన్ చేసుకొని రైతులు వారికి కావాల్సిన ఎరువులను కొనుగోలు చేసుకోవచ్చని అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు,ఎన్.రమాదేవి, గ్రామ వ్యవసాయ సహాయకుడు రామరాజు,రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూజివీడులో ముమ్మరంగా వాహనాల తనిఖీ



**ఏలూరు జిల్లా/నూజివీడు,జూన్ 3 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణం లోని ప్రధాన కూడలి అయిన బస్టాండ్ సెంటర్ వద్ద మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు కృష్ణవేణి, ప్రవీణ ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ, సరైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి జరిమానాలు విధించారు. (ట్రిబుల్ రైడింగ్), డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడటం (మొబైల్ డ్రైవింగ్) వంటి ప్రమాదకర చర్యలపై నిఘా పెట్టారు. వయస్సు నిండకుండానే వాహనాలు నడుపుతున్న మైనర్లను, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిని, వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు (ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్) చూపించని వాహనాలను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఎటువంటి సరైన పత్రాలు లేని పలు వాహనాలను అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రయాణాల్లో హెల్మెట్ ధరించడం ప్రాణరక్షణని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రమాదాల నివారణకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

## ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు పై పేర్ని నాని చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించు కోవాలి

- బాపులపాడు మండలం తెలుగు రైతు ఉపాధ్యక్షుడు మేడికొండ సూర్యప్రకాష్ రావు డిమాండ్ .



**హనుమాన్ జంక్షన్, జూన్ 3 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు గారు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, వైఎస్సార్‌సీపీకి రాజకీయంగా మనుగడ కష్టమని గ్రహించిన కొందరు నేతలు అనవసర విమర్శలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న యార్లగడ్డ వెంకట్రావు నాయకత్వాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని, వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూసే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న నాయకులపై నిరాధార ఆరోపణలు చేయడం మానుకుని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని పేర్ని నానికి సూచించారు. ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని మేడికొండ సూర్యప్రకాష్ రావు కోరారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188